Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :81 పేజీలు 8 వెల : 5

ఆదివారం 14 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2లో..

## సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

### జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు

సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు.



## సమస్యలు, సవాళ్లు దాటి.. సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం

అమరావతి: జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులని, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ప్రభుత్వం బదిలీలు చేసింది. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించింది. 26 జిల్లాల ఎస్పీలు చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు, లా అండ్ ఆర్డర్ సహా పలు అంశాలపై ఎస్పీలకు సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులు, సెక్రటరీలతో సీఎం సమావేశం అయ్యారు. 15, 16 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ అజెండా, నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు. అధికారుల బదిలీలతో పాలనలో వేగం పెంచే ప్రయత్నాల్లో ముఖ్యమంత్రి ఉన్నారు. మంత్రులు మరింత సమర్థంగా, ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం సూచించారు. సమస్యలు, సవాళ్లు దాటి సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం.. ఇప్పుడు పాలనలో వేగం పెరగాలంటూ మంత్రులకు, ఉన్నతాధికారులకు సీఎం స్పష్టం చేశారు.



2లో..

## అమరావతిపై నాలుక మడత మాటలు

### ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే

### ఇప్పుడు మాట మార్చిమాట్లాడిందీ వారే

### వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు

### డయేరియా మరణాల వార్తలు అబద్ధం

### మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

# వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు

### తుదిదశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు

### పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయనగరం: భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ-కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు- గుర్తించామని చెప్పారు. మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా



ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ- కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ- పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. -టె-ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు-బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు.

రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలు దశలో 22 ఏరో బ్రిడ్జ్‌లు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ- 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.



2లో..

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

### 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్

### అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు

### నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం

### నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



## ఇంటర్ బోర్డు భూముల ఆక్రమణ ఆక్రమణలు కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా (అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్‌కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది. శనివారం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.

## యూరియా బాధలు

### పట్టించుకోని రేవంత్ సర్కార్

### మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్: రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు- మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా ఉండం' అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## దేశానికి మణిహారం మణిపూర్

### మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం

### రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ

### శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం

### రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ

### మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు.



2లో..



2లో..

## విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం

### మూడు రాజధానుల పేరుతో జగన్ నాటకాలు

### కూటమి ద్వారా ఏపిలో అభివృద్ధి పరుగులు

### నేడు విశాకలో సారథ్య సమావేశానికి నడ్డా రాక

### బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడి

విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పకొచ్చారు.

# గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ



సిద్దిపేట: గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్ కి వెళ్లారని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుందు మంచి ఉద్యోగం వస్తేనే బాగుందు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడదం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరునుంచి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు పోవాలంటే ఏం చేయాలనే విషయాలలో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్ కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక్క నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్దిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు- చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ- టవర్లో కంపెనీలు ఏర్పాటు- చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయడానికే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైనా చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ- ప్రపంచంలో పోటీ-పడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండని హరీశ్ యువతకు హరీశ్ మార్గదర్శనం చేశారు.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

అమరావతి: రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# దేశానికి మణిహారం మణిపూర్



ఇంఫాల్:మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

# అమరావతిపై నాలుక మడత మాటలు

విజయవాడ: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. గతంలో మూడురాజధానులని ప్చారం చేసిన విషయం మరచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఆనాడు వైకాపా బాధ్యతతాయుతంగా పనిచేసివుంటే ఇవాళ రాజధాని పూర్తి అయివుండేదన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ-, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు. రాజధానిని అభాసుపాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు- కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్‌ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు- చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

# ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

హైదరాబాద్: ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ-మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎ-క్సై-÷-సజ్‌శాఖ పట్టు-కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్‌ను పట్టు-కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు- సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టు-బడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టు-కున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖ స్టీల్‌పై లెఫ్ట్ పార్టీల దుష్ప్రచారం



విశాఖపట్నం: గత జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడిందని,దీనిని ప్రజలు అప్పుడే ఎలా మరచిపోతారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహారించారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. శనివారం విశాఖపట్నంలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవ్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. విశ్వాఖ ప్లాంట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. అమ్మడం అన్న పరిస్థితి లేకుండా ఆర్థిక సాయంతో కేంద్రం ఆదుకుందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనూ జరుగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని మొదట కోరింది బీజేపీనే. విశాఖ ఉక్కు పరిశ్రమలో ఏదో జరిగిపోతోందని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో జరుగుతున్న మంచిని ఎందుకు బయటకు చెప్పడం లేదని పీవీఎన్ మాధవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. విశాఖలో సారథ్యం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని... ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. విశాఖలోని రైల్వే మైదాన వేదికలో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. సారథ్యం యాత్ర బహిరంగ సభలో బీజేపీలోని ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామని గుర్తుచేశారు. సారథ్యం యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీలోని ప్రతి కార్యకర్త పని చేయాలనే విధంగా సారథ్యం యాత్ర చేపట్టామని వెల్లడించారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామని తెలిపారు. సారథ్యం యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయి. అక్టోబర్ 2తేదీన ఏపీవ్యాప్తంగా ఖాదీ సంతలను నిర్వహిస్తాం. నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సాహసోపేతమైన నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అనేక రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటిస్తారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతమైంది. విశాఖలో 'సారథ్యం' బహిరంగ సభను ఆదివారం నిర్వహించనున్నట్లు మాధవ్ తెలిపారు. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో పాటు-.. రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. విశాఖలోని రైల్వే మైదానం వేదిక ఈ సభ జరగనుంది. 'సారథ్యం' బహిరంగ సభలో విశాఖలోని పార్టీ ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తున్నట్లు- మాధవ్ తెలిపారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వచ్చింది. ఈ యాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని మాధవ్ పేర్కొన్నారు.

# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

అమరావతి: పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

వాషింగ్టన్: రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది.

ఉత్తేజిత దినపత్రిక



# రేషన్ కార్డుదారులకు 25వ తేదీ వరకే ఛాన్స్..



తెలంగాణ: కొత్తగా రేషన్ కార్డు తీసుకున్న వారికి మరో సమస్య ఎదురవుతోంది. జూన్ నెలలో మూడు నెలల రేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ తర్వాత నెల నుంచి కొత్తగా కార్డు వచ్చిన వారికి ఇస్తామని చెప్పింది. అయితే సెప్టెంబర్ 1 నుంచి రేషన్ సరఫరా చేస్తుండగా.. కొత్తగా కార్డు వచ్చిన వారికి రేషన్ సరఫరా చేసేందుకు నిరాకరిస్తున్నారు. దీనికి కారణం.. వారి వివరాలు అప్ డేట్ కాకపోవడమే. అయితే ఈ అప్ డేట్ చేసేందుకు కూడా ఒక టైం పిరియడ్ అనేది ఉంటుంది.

సెప్టెంబర్ 25వ తేదీ తెలంగాణ రేషన్ కార్డు దారుల కోసం కీలకమైన గడువుగా మారింది. అదేంటి..? ఇక నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకోరా..? అని అనుకుంటున్నారా..? అదేం లేదు..? కొత్తగా కార్డులు పొందిన వారు తమ వివరాలను ఈ తేదీ లోపు అప్‌డేట్ చేయకపోతే ఆ పై వచ్చే నెలలో బియ్యం అందదు. అంటే అక్టోబర్ నెలలో బియ్యం ఇవ్వరు. ఇలా మీ వివరాలు అప్ డేట్ కాకపోతే.. రేషన్ కార్డు ఉన్నా.. రేషన్ ఇవ్వరనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సి ఉంటుంది.

ఇటీవల సూర్యాపేటలోని ఓ మహిళకు రేషన్ కార్డు వచ్చినా, అప్‌డేట్ జరగకపోవడంతో దుకాణంలో బియ్యం అందలేదు. అధికారులు స్పందించి ఆగస్టు 25లోపు రేషన్ కార్డు సమాచారం అప్ డేట్ చేసిన వారికి మాత్రమే సెప్టెంబర్ లో రేషన్ అందుతుందని స్పష్టం చేశారు. ఇక అక్టోబర్ నెల రేషన్ కావాలంటే.. సెప్టెంబర్ 25వ తేదీలోగా సదరు వ్యక్తుల పేర్లు అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ఏఎస్ఓ లెవల్లో జరుగుతుంది. మీకు దగ్గర్లోని రేషన్ దుకాణాదారుడి వద్దకు వెళ్లినా.. సమస్యకు పరిష్కారం చెబుతారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ కార్డుల మంజూరు వేగం పెరిగింది. ప్రజాపాలనలో మీసేవా ద్వారా దరఖాస్తు చేసినవారికి విడతల వారీగా కార్డులు ఇచ్చారు. జూన్‌లో మూడు నెలల బియ్యం ఒకేసారి ఇచ్చినా.. కొత్త కార్డులు పొందిన వారిలో కొందరికి మాత్రమే లభించాయి. జూలై, ఆగస్టు మధ్య దరఖాస్తు చేసుకు న్నవారికి సెప్టెంబర్ నుండి బియ్యం అందించాలనే ప్రణాళికతో అధికారులు ముందుకు సాగారు. కానీ సాంకేతిక సమస్యల వల్ల అప్‌డేట్ కాకపోవడంతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ కార్డు అప్‌డేట్ ప్రక్రియను ఏఎస్ఓ కార్యాలయాలు ప్రతి నెల 25లోపు పూర్తిచేస్తాయి. ఆ తర్వాత నమోదు చేసుకున్నవారికి వచ్చే నెల నుండి సరఫరా ప్రారంభమవుతుంది. అందువల్ల లబ్ధిదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని సూర్యాపేట ఏఎస్వో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరికీ సరుకులు తప్పనిసరిగా చేరతాయని భరోసా ఇచ్చారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ వర్తిస్తుంది. కొత్త కార్డుదారులు తప్పకుండా ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కుటుంబ సభ్యులందరిని సమీప రేషన్ దుకాణానికి తీసుకెళ్లి బయోమెట్రిక్ నమోదు చేయించాలి. ఇది ఆధార్‌తో అనుసంధానం కావడం వల్ల బినామీలకు అవకాశం లేకుండా చేస్తుంది. ప్రభుత్వం గత రెండేళ్లుగా గడువులు పొడిగిస్తూ వస్తున్నా.. కేవైసీ చేయించు కోని వారి సంఖ్య తగ్గడం లేదు. ఇలానే చేస్తే..వారి రేషన్ కార్డులు కూడా రద్దయ్యే అవకాశాలు ఉంటాయి.

## మాండ్ర గిడ్డారెడ్డి వర్ధంతికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 13**

దివిలో కొలువైవున్న మా ఆరాధ్య దైవం మాండ్ర గిడ్డారెడ్డి అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మాండ్రా సురేంద్రనాథరెడ్డి లు పేర్కొన్నారు. శనివారం నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో కీ.శే మాండ్ర గిడ్డా రెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండ గిడ్రారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## యూరియ రైతుల కొరకు అందుబాటులో ఉంది

**మండల వ్యవసాయ అధికారి షేక్షావలి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 13**






నందికొట్కూరు మండలంలోని రైతుల కొరకు వ్యవసాయ శాఖ యూరియా ను ఇఫ్కో ఈ బజార్ నందు 36 టన్నులు మరియు మన గ్రోమర్ సెంటర్ నందు 24 టన్నులు రైతులకు అందుబాటులో ప్రభుత్వం ఉంచింది కాబట్టి కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్కు తీసుకుని వచ్చి ఈపాస్ ద్వారా యూరియాను తీసుకోవాల్సిందిగా నందికొట్కూరు మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.

# అసైన్డ్ భూములకు పట్టాలు.. భారీగా దరఖాస్తులు..



తెలంగాణ: అసైన్డ్ భూమి అనేది ప్రభుత్వం నిరుపేదలు, భూమిలేని కుటుంబాలు, వెనుకబడిన వర్గాలకు జీవనోపాధి కోసం ఉచితంగా కేటాయించే భూమి. ఈ భూమిని కేటాయించే ప్రధాన ఉద్దేశం పేదలు వ్యవసాయం చేసుకుని జీవనోపాధి పొందడం. వీటిని ముఖ్యంగా భూమి లేని కూలీలకు, పేద రైతులకు, వితంతువులు, వికలాంగులు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి కేటాయిస్తారు. ఈ భూములను వేరే వాళ్లకు అమ్మడానికి వీలు లేదు. అయితే చాల కాలంగా ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా లేక ఇబ్బందులకు గురవుతు న్నారు. వారి కోసం ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రకారం పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. అసైన్డ్ భూములు అనేవి ప్రభుత్వం నిరుపేదలు, భూమిలేని రైతులు, కూలీలు, వితంతువులు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు జీవనోపాధి కోసం ఉచితంగా కేటాయించే భూములు. ఈ భూములను ఇవ్వడంలో ప్రధాన ఉద్దేశం భూమి లేని కుటుంబాలకు వ్యవసాయ అవకాశాన్ని కల్పించడం, స్వయం సమృద్ధి దిశగా నడిపించడం.

**అసైన్డ్ భూముల కేటాయింపు విధానం..**

1954 తర్వాత రాష్ట్రంలో అసైన్డ్ భూముల కేటాయింపు చట్టం అమల్లోకి వచ్చింది. ఈ భూములు కేవలం సాగు కోసం మాత్రమే వినియోగించాలి. అమ్మకం, బదిలీ లేదా రియల్ ఎస్టేట్ లావాదేవీలు పూర్తిగా నిషేధం. సాగు చేయని పక్షంలో ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు.

**భూభారతి చట్టం ప్రవేశం..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూభారతి చట్టం అమలు చేసింది. దీని ద్వారా సాగులో ఉన్న రైతులకు శాశ్వత హక్కులు ఇచ్చే ప్రక్రియ మొదలైంది. చాలా కాలంగా సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీని ఫలితంగా రైతులు భవిష్యత్తులో భూమి హక్కుల విషయంలో న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోకుండా ఉండే అవకాశం లభించింది.

**పరిశీలన ప్రక్రియ..**

ప్రభుత్వ భూములపై సాగు చేస్తున్నవారిని గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు , లైసెన్స్‌డ్ సర్వేయర్లు కలిసి పరిశీలన చేపడుతున్నారు. పెద్దపల్లి జిల్లాలో భూభారతి గ్రామ సభల ద్వారా 3,404 దరఖాస్తులు అందాయి. వీటిలో 662 మంది కొత్త పాసు పుస్తకాలు లేనివారు ఉండగా.. 43 మంది కాస్తులో లేనివారిగా తేలారు. 1,986 మంది భూములు మోకాపై ఉండగా.. ఆధారాలు లేని 1,445 దరఖాస్తులు గుర్తించారు. 360 మంది ఇతరుల నుండి కొనుగోలు చేసిన కేసులు బయటపడ్డాయి. ఈ వివరాలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోని కమిటీకి పంపిస్తారు. ఆ తర్వాత తుది పరిశీలన చేపట్టి.. అర్హులైన వారికి పట్టాలు ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

# గ్రామ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్..




తెలంగాణ: ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ అమలులో అవకతవకలు జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లాలోని భీమారం మండలంలో.. నిజమైన లబ్ధిదారులకు బదులు తప్పుడు సమాచారం నమోదు అయినట్లు ఆరోపణలు వచ్చాయి. గ్రామ కార్యదర్శి పుష్పలత, కారోబార్ రాజేష్ ఈ తప్పులకు కారణమైనట్లు గుర్తించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. రాజేష్‌ను విధుల నుంచి తొలగించారు. పుష్పలతను సస్పెండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పథకం అమలులో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ ఉదంతం పథకం అమలులో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అసలు ఏం జరిగిందంటే.. జగిత్యాల జిల్లాలోని భీమారం మండలం, ఈదుల లింగంపేట గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు అందింది. దీనిపై వెంటనే విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు షాక్‌కు గురయ్యారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ పుష్పలత, మల్టీపర్పస్ వర్కర్ రాజేష్ ఇద్దరూ లబ్ధిదారుల వివరాలను తప్పుగా అప్‌లోడ్ చేసినట్లు తేలింది.

నిజమైన లబ్ధిదారుడికి బదులుగా, జమ్మికుంట లావణ్య అనే పేరుతో వివరాలు, ఫోటోలు అప్‌లోడ్ చేశారు. గ్రామ కార్యదర్శి పుష్పలత కనీసం లబ్ధిదారుల ఇంటికి వెళ్లకుండానే, తన లాగిన్ వివరాలతో తప్పుడు ఫోటోలను అప్‌లోడ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ పొరపాట్ల కారణంగా ఇల్లు వేరే వ్యక్తికి మంజూరైనట్లు అధికారులు నిర్ధారించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు.. రాజేష్‌ను విధుల నుంచి తొలగించగా, పంచాయతీ కార్యదర్శి పుష్పలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యం సొంత ఇల్లు లేని పేదలకు, ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించడం. తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం కింద ఐదు లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో సొంత స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు, స్థలం లేనివారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు అందిస్తారు. జగిత్యాల జిల్లాలో జరిగిన సంఘటన కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అనేక ఫిర్యాదులు వస్తున్నట్లు సమాచారం. కొన్ని చోట్ల ఏజెంట్లు, కమీషన్ల కోసం లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసి తప్పుడు వివరాలు నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్ల, పథకం పారదర్శకతపై అనుమానాలు కలుగుతున్నాయి. లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేటప్పుడు, సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు కూడా కొన్నిసార్లు తప్పుడు వివరాలకు కారణమవుతున్నాయి.

ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. క్షేత్ర స్థాయిలో జరిగే అక్రమాలను అరికట్టడం ఒక పెద్ద సవాలుగా మారింది. ఈ సమస్యను పరిష్కరించడానికి.. లబ్ధిదారుల ఎంపికలో మరింత నిబంధనలు, అలాగే నిరంతర పర్యవేక్షణ అవసరం. అలాగే.. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇతరులకు ఒక హెచ్చరికగా ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన అర్హులైన పేదలకు చేరాలంటే.. ప్రభుత్వ యంత్రాంగం, లబ్ధిదారులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ప్రత్యేకంగా క్రికెట్ స్టేడియం..



హైదరాబాద్: పోలీసులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి కోసం ప్రత్యేకంగా క్రికెట్ స్టేడియాన్ని నిర్మించబోతుంది. సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో కేవలం పోలీసుల కోసం మాత్రమే క్రికెట్ స్టేడియాన్ని నిర్మించబోతున్నారు. అన్ని సౌకర్యాలతో దీన్ని నిర్మించనున్నారు. క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం అంబర్‌పేట లేదంటే ఆరాంఘర్ చౌరస్తా స్టేడియంలో స్థలం పరిశీలిస్తున్నారు అధికారులు.

ఈ స్టేడియాన్ని పోలీసు సిబ్బందికి ఉచితంగా, సాధారణ ప్రజలకు అద్దెకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నిర్మించబోయే ఈ క్రికెట్ స్టేడియం కేవలం క్రీడా అవసరాల కోసమేనని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరి నాటికి స్టేడియం నిర్మాణం పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

నగరంలో విధులు నిర్వర్తించే సిటీ పోలీసులకు సొంతంగా క్రికెట్ స్టేడియం లేదు. దీంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో గోషామహల్‌లో శివకుమార్ లాల్ పోలీసు స్టేడియం ఉన్నప్పటికీ సౌకర్యాల కొరత వల్ల దాన్ని సరిగా వినియోగించలేకపోయారు. ఈక్రమంలో ఇప్పుడు నిర్మించబోయే స్టేడియాన్ని అన్ని హంగులతో నిర్మించనున్నారు. గతంలో శివకుమార్ లాల్ పోలీస్ స్టేడియంలో.. కేవలం పోలీసు ట్రైనింగ్, డ్రిల్స్‌తో పాటుగా కొన్ని రకాల క్రీడలు నిర్వహించడానికి మాత్రమే అనుమతించేవారు. ప్రభుత్వం.. ప్రస్తుతం ఇక్కడకు ఉస్మానియా ఆస్పత్రిని తరలించే యోచనలో ఉంది. ఇప్పటికే ఉస్మానియా ఆసుపత్రిని అఫ్జల్‌గంజ్ నుంచి గోషామహల్‌కు తరలించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇక్కడ ఉన్న 43.37 ఎకరాల స్టేడియం స్థలం నుంచి 31 ఎకరాల 39 గుంటలను ఉస్మానియా ఆసుపత్రికి కేటాయించారు. మిగిలిన 11 ఎకరాల 38 గుంటల స్థలాన్ని పోలీసు అవసరాలకు కేటాయించారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్ స్టేడియం స్థలం తీసుకున్నందుకుగాను.. అందుకు బదులుగా ఆరాంఘర్ ప్రాంతంలో 12 ఎకరాలను పోలీసులకు ఇచ్చారు. ప్రస్తుతం అంబర్‌పేట, ఆరాంఘర్ ప్రాంతాలను స్టేడియం నిర్మాణం కోసం పరిశీలిస్తున్నారు. అంబర్‌పేట పోలీసు ట్రైనింగ్ కాలేజీ (పీటీసీ)లో స్థలం ఉంది. కానీ, అక్కడికి వెళ్లడానికి సరైన సదుపాయాలు లేవని అధికారులు భావిస్తున్నారు. ఆరాంఘర్ చౌరస్తాలో ప్రభుత్వం కేటాయించిన 12 ఎకరాలలో స్టేడియం నిర్మించాలని ఆలోచిస్తున్నారు. అక్కడ రాష్ట్రస్థాయి బ్యారెక్స్, ప్లేగ్రౌండ్, డ్రిల్ ఏరియా కూడా నిర్మించాలని డీజీపీ కార్యాలయం నిర్ణయించింది. ఇందులో నాలుగు ఎకరాలను క్రికెట్ స్టేడియం కోసం కేటాయించాలని అనుకుంటున్నారు. ఈ ప్రాంతం విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఉండటంతో రాకపోకలకు కూడా అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఇక కొత్తగా నిర్మించబోయే స్టేడియాన్ని కేవలం క్రికెట్ కోసమే ఉపయోగిస్తారు. సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు అనుమతించరు. దీనిలో క్రికెట్ ఆడటానికి, శిక్షణ ఇవ్వడానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించనున్నారు. పోలీసు స్పోర్ట్స్ మీట్స్, పోలీసు అధికారులు, సిబ్బంది వారాంతాల్లో ఇక్కడ క్రికెట్ ఆడుకోవచ్చు. ఈ క్రికెట్ స్టేడియం పోలీసులకు ఉచితం.. సాధారణ ప్రజలు, క్రీడాకారులు అద్దె చెల్లించి వినియోగించుకోవచ్చని తెలిపారు.

## పెరగనున్న ట్రైన్ సర్వీసులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైల్వే ప్రయాణికులకు శుభవార్త. పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా జిల్లాలోని కీలక రైల్వే స్టేషన్లలో మరిన్ని సూపర్‌ఫాస్ట్, వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపివేయడానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు అంగీకరించారు. ఇటీవల జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, రైళ్ల స్టాపులు, రాకపోకలు పెంచాలని అధికారులను కోరారు.

గత నెలలో ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. ఈ ప్రతిపాదనలకు దక్షిణ మధ్య రైల్వే అధికారు లు సానుకూలంగా స్పందించారు. ఈ నిర్ణయా లు ఈ నెల 10వ తేదీ నుంచి అమల్లోకి వస్తా యని రైల్వే అధికారులు తెలిపారు. ట్రైన్ల స్టాపే జీపై ఎంపీ డీకే అరుణ హర్షం వ్యక్తం చేశారు. బెంగళూరులోని యశ్వంత్‌పుర నుంచి జబల్‌పూర్ వెళ్లే, తిరుగు ప్రయాణంలో జబల్‌పూర్ నుంచి బెంగళూరుకు వచ్చే వారాంతపు రైళ్లు ఇకపై మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఆగనున్నాయి. ఈ స్టాపుతో బెంగళూరు, మధ్యప్రదేశ్‌లకు వెళ్లే ప్రయాణికులకు ప్రయోజనం చేకూరనుంది.

## జాతీయ లోక్ అదాలత్లో 385 కేసులు పరిష్కారం



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 13**

నందికొట్కూరు కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు 385 కేసులను పరిష్కరించి 8,79,126/- నష్టపరిహారాన్ని అందించినట్లు సీనియర్ సివిల్ జడ్జి ఏ శోభారాణి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకారం అందించినటువంటి నందికొట్కూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులకు పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ సదవకాశాన్ని విని యోగించుకొనందుకు కచ్చిదారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి శరభయ్య, ఏపీపీ సుస్మిత, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ముగ్గురు మృతి..

జోగులాంబ: గద్వాల జిల్లాలో పిడుగుపాటు విషాదం చోటుచేసుకుంది. అయిజ మండలం భూంపురం శివారులో పత్తి చేనులో పని చేస్తున్న ముగ్గురు రైతులు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. మృతులు పార్వతమ్మ (22), సర్వేశ్ (20), సౌభాగ్యమ్మ (40)గా గుర్తించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలై సమీప ఆసుపత్రికి తరలించారు. ఆకస్మికం గా జరిగిన ఈ దుర్ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. వర్షకాలంలో రైతులు, కూలీలు పొలాల్లో శ్రమించే సమయంలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా యని గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి ఫిక్స్.. మాగంటి భార్యకే అవకాశం



హైదరాబాద్: ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోవడంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక తప్పనిసరి అయ్యింది. ప్రస్తుతం పార్టీలన్ని అభ్యర్థులను ప్రకటించే పనిలో తలమునకలయి ఉన్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతను ప్రకటించింది. జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరవేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. సునీతను గెలిపించడమే మాగంటి గోపీనాథ్‌కు ఇచ్చే అసలైన నివాళి అన్నారు. అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహించనన్నారు. ఈక్రమంలో పార్టీలన్ని అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీగా ఉన్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత పేరు ప్రకటించింది. ఆమె దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య.

తెలంగాణ భవన్‌లో బుధవారం నాడు కేటీఆర్ అధ్యక్షతన జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ భార్య సునీతతో పాటు.. మాజీ మంత్రి గంగుల కమలాకర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను ప్రకటిస్తున్నాము అని తెలిపారు. ఆమెకు అందరి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నాను. జూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించడమే గోపీనాథ్‌కు ఇచ్చే సరైన నివాళి అన్నారు కేటీఆర్.

ఈ ఉప ఎన్నికలో ఒక్కో ఓటుకు రూ. 5 వేలు పంచితే తామే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్క దాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. అలానే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా పెద్దల జోలికి వెళ్లదని.. అందుకే సీఎం సోదరుడు చెరువుని ఆక్రమించి ఇల్లు నిర్మించినా పట్టించుకోలేదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి.. వారి ఇళ్లు కూలగొడతుందని కేటీఆర్ విమర్శించారు. అలానే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో సర్వేలు నిర్వహించామని.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి చాలా బాగున్నట్లని తెలుస్తోందని కేటీఆర్ అన్నారు. కొన్ని బస్తీల్లో వెనకబడి ఉన్నామని.. అందరం కలిసి కట్టుగా పని చేస్తే పార్టీ గెలుస్తుందని తెలిపారు. కార్యకర్తలు, నాయకులంతా కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం శ్రమించాలి అన్నారు. అలానే ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లను తొలగించి.. లేని వారి పేర్లు చేర్చాలన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చాటాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవ్వాలని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మాగంటి సునీత మాట్లాడుతూ.. తన భర్త మాగంటి గోపీనాథ్‌లాగే.. తనకు కూడా కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని ఆమె పిలుపుని చ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఉత్తేజిత దినపత్రిక

# రాష్ట్రస్థాయి పోటీలకు మద్దికేర శ్రీ విద్యా సాయి పాఠశాల విద్యార్థులు ఎంపిక

**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ వెంకట మాధవ్, ప్రిన్సిపల్ బాల సునీత.**

**మద్దికేర: ఉత్తేజిత న్యూస్:**

మండల కేంద్రమైన మద్దికేరలో గల శ్రీ విద్యా సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 14 ఆదివారం రోజున కర్నూలులోని గుడ్ షప్పర్డ్ పాఠశాలలో నిర్వహించు 17వ రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో విద్యాసాయి పాఠశాలకు చెందిన బి.వర్షిత,కే.సురేష్ లు ఎంపికైనట్లు పాఠశాల పిఈటి ఇస్మాయిల్ తెలియజేశారు. రాష్ట్రస్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈనెల 26 నుండి 29 వరకు హైదరాబాదు నందు జరిగే 17వ జాతీయస్థాయి మినీ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని పిఈటి ఇస్మాయిల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్న



వర్షిత,సురేష్ లను పాఠశాల కరస్పాండెంట్ వెంకట మాధవ్,ప్రిన్సిపల్ బాల సునీత యాదవ్,పిఈటి ఇస్మాయిల్,పాఠశాల అధ్యాపకులు తదితరులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.

# రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 13**




రిటైర్ అయినా కూడా తమ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విధ్యాలయల రిటైర్డ్ ఉద్యోగ సంఘం ఏపి రాష్ట్ర కమిటి అధ్యక్షులు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్మయి, ట్రెజరర్ నారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుణశేఖర్ లు ఆవేదన వ్యక్తం చేసారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ 2018-2021 సంవత్సరాల కాలంలో డిఏ అరియర్స్ ఇవ్వలేదని, ప్రభుత్వం ఆమోదించినప్పటికి చెల్లింపులు మాత్రం జరగలేదన్నారు. హెడ్ ఆఫీసులో పని చేసిన సిబ్బంది మాత్రమే తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా 2020 నుండి రిటైర్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంత వరకు ఇవ్వలేదని, హెడ్ ఆఫీసులో వారికి మాత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇంక్రిమెంట్స్, ప్రమోషన్ ఇంక్రిమెంట్స్, పిఆర్సి, సాలరీ అరియర్స్ ఇంకా పెండింగులో వున్నాయని తెలిపారు. మెడికల్ బిల్స్ శాంక్షన్ కాకుండా 65 మంది మృతి చెందారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన తమపై ప్రభుత్వం దయ చూపించి తమ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున ప్రభుత్వాన్ని ఉద్దేశించి వారు విజ్ఞప్తి చేసారు.

# తిరుమలలోని పలు ప్రాంతాల్లో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 13.**



తిరుమలలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఆయన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రోజు రోజుకూ మారుతున్న టెక్నాలజీని అనుసరించి నూతన సాఫ్ట్‌వేర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని సూచించారు. తిరుమలలో మిస్సింగ్ పర్సన్స్ గుర్తించే ప్రక్రియ మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుమలలోని ప్రతి అంగుళాన్ని మానిటర్ చేయగల విధంగా సిబ్బందిని నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. రియల్ టైమ్‌లో వ్యక్తుల గుర్తింపు, ఘటనలపై నిఘా కోసం ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను వినియోగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్%డ%టీ సిబ్బందితో కూడా టెక్నాలజీ వినియోగంపై చర్చించారు. అనంతరం ఈవో లగేజీ కౌంటర్‌ను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. దర్శన టోకెన్ పొందిన సమయం, దర్శనం పూర్తైన సమయాలను వాకబు చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ శ్రీవారి దర్శనం టీటీడీ సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 కు చేరుకుని భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవకులతో మాట్లాడారు. భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు మరింత నాణ్యమైన శిక్షణ ఇచ్చి తద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీపీఆర్వో డాక్టర్ టి.రవికి సూచించారు. ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, వీజీవోలు శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డా. మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 13.**



టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రటరీ శ్రీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా శ్రీ సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో కుదేలవుతున్న ఉల్లి, సజ్జ రైతులు

**చేతికొచ్చిన పంట నీళ్ల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉల్లి,సజ్జ పంటలను సాగు చేసిన రైతులు కుదేలవుతున్నారు. సాగుచేసిన పంట చేతికొచ్చిన సమయంలో ఏకధాటిగా వర్షాలు కురవడంతో చేతికొచ్చిన పంటలు నీళ్ల పాలవుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లి పంటకు సరైన ధర లేక పెట్టుబడులు కూడా రావడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సజ్జ పంట కోసి ఆరబోసే సమయంలో వర్షాలు కురవడంతో గింజలు తడిచి మొలకెత్తుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెడితే వాతావరణ మార్పుల వలన చేతికొచ్చిన పంటలు వర్షార్పణం కావడంతో రైతులు ఆత్మహత్యలు వంటి చర్యలకు పాల్పడుతున్నారని పలువురు రైతులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కొరకు కృషి చేయాలని రైతులు తెలియజేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరహారాన్ని అందజేయడం ద్వారా రైతులకు కాస్త ఉపశమనం కలుగుతుందని పలువురు రైతులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని రైతులు తెలియజేస్తున్నారు.

# పరిశ్రమలు ప్రభుత్వం రెండూ కలిసి ముందుకు వెళ్ళాలి

**మన లక్ష్యం ప్రపంచ స్థాయిలో Ease of Doing Business లో ముందువరుసలో నిలవడం : పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్**

**రాష్ట్ర ప్రాధాన్యతలలో పారిశ్రామిక అభివృద్ధి అగ్రస్థానంలో ఉంది**

**పెట్టుబడిదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 13:**




పరిశ్రమలు, ప్రభుత్వం రెండూ కలిసి ముందుకు వెళితేనే ప్రపంచ స్థాయిలో %జుఖంవ శీట ణశీఱఅస్త్ర దీబంఱఅవంం% లో ముందువరుసలో ఉంటామని పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ తెలిపారు. శనివారం ఉదయం తిరుపతి లోని కెన్సెస్ హోటల్ నందు ఏర్పాటు చేసిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సు లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. డా.ఎస్. వెంకటేశ్వర్ హాజరవగా, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ విర్చువల్ గా హాజరై పరిశ్రమ యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ..గ్లోబల్ స్థాయిలో భారత్ అనేది విస్తృతమైన అవకాశాలున్న దేశం అని ఆ అవకాశాలను వాడుకోవాలంటే ప్రస్తుత వ్యవస్థలో సరళీకరణ, ఆన్‌లైన్ సౌకర్యాలు, నమ్మకం ఆధారిత విధానం ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే దేశం డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందన్నారు. %జుఖంవ శీట ణశీఱఅస్త్ర దీబంఱఅవంం% అనే కాన్సెప్ట్ 1990 ల నుంచే మొదలైందని, 1991-92లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, అప్పటి నుంచి ఇది మరింత ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు. ఏ పెట్టుబడైనా (%ఖీణ×% గానీ, %ణశీఎవర్‌అ౩% గానీ) సులభంగా జరిగేలా చేస్తేనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మన రాష్ట్రం ఈ విషయంలో ముందుందని,అందులో భాగంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో సిస్టమ్, మీ సేవా కేంద్రాలు, గ్యారెంటీ యాక్ట్ వంటి కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. కానీ ఇంకా మెరుగుదల అవసరం ఉందని తెలిపారు. భారత ప్రభుత్వం ఇటీవల 23 %భాతీఱశీతీఱఎ ాాతీఋం% గుర్తించిందని, వీటిలో ఫైర్ అప్రూవల్స్, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్, లేఅవుట్ అప్రూవల్స్ వంటి అంశాలు ఉన్నాయని, వీటిపై రాష్ట్రాల పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ చేస్తున్నారన్నారు. మన రాష్ట్రం ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్నా, టాప్‌లో లేదని, సింగపూర్, యూరప్ దేశాల స్థాయిలో మనం నిలబడాలంటే గ్లోబల్ బెంచ్‌మార్క్ తీసుకొని ముందుకు వెళ్ళాలని అన్నారు. పరిశ్రమలు నైతిక విలువలను పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా అనుసరించాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడాలంటే కేవలం ఉత్పత్తులు తయారు చేయడమే కాకుండా, వాటి నాణ్యతను కూడా నిలబెట్టుకోవాలని పరిశ్రమ యజమానులకు సూచించారు. ప్రభుత్వం పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. మీ ఆలోచనలు, ప్రతిపాదనలు, రంగాలవారీగా అవసరాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. మనం కలిసి పనిచేస్తే, ఆంధ్రప్రదేశ్ %జుఖంవ శీట ణశీఱఅస్త్ర దీబంఱఅవంం%లో ముందువరుసలో నిలబడటమే కాకుండా, ప్రపంచానికి ఒక మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. చిన్న స్థాయి వ్యాపారాలు ఏ అనుమతి లేకుండానే వెంటనే ప్రారంభించేలా లిస్ట్ తయారు చేయాలని, ఉదాహరణకు, ట్రేడ్ లైసెన్స్ అవసరం లేని వ్యాపారాలు ఉంటే వాటిని గుర్తించాలన్నారు. పరిశ్రమల సంఘాలు (CII, SME, Federation of Industries etc.) ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. 2025 నాటికి భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వచ్చే 10-15 ఏళ్లలో ప్రపంచంలో టాప్ 2 లోకి రావడానికి అవకాశముందన్నారు. %మీూవీజుం%, ముఖ్యంగా సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు క్వాలిటీ మైలురాళ్లకు చేరుకోవాలంటే ప్రభుత్వ సహాయం అవసరం ఉంటుందన్నారు. మీరు సెక్టార్ వారీగా అవసరాలను తెలపాలని ఉదాహరణకు CTP (Common Testing/Processing facilities) కోసం 20% లేదా 30% గ్రాంట్ కు మేము మద్దతు ఇస్తామన్నారు.

# కేసులలో సీజ్ అయిన వాహనాలు వేలం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 13**



కర్నూల్ ఎక్సైజ్ డిప్యూటి కమీషన్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ సూచనల మేరకు, నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. రాముడు ఆధ్వర్యంలో 15.09.2025 సోమవారం ఉదయం 10:00 గంటలకు నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలు (03) వాటిని బహిరంగ వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ప్రభుత్వ నిబంధనల మేరకు ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా శనివారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.

# మల్టీ నేషనల్ కంపెనీల లో ఉద్యోగాలకు ఎంపిక

**బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తో ఉత్తమ భవిష్యత్తు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 13**

నందికొట్కూరు బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు నాంది ఫౌండేషన్ మరియు టెక్ మహేంద్ర వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెప్టెంబర్ 8 నుండి సెప్టెంబర్ 13వ తేదీ వరకు బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ట్రైనింగ్ లో ఫైనల్ ఇయర్ విద్యార్థినిలు 92 మంది శిక్షణ తీసుకోవడం జరిగింది. శనివారం చివరి రోజు చివరి స్కిల్ ప్రోగ్రాం నందు శిక్షణ పొందిన విద్యార్థినలకు నాంది ఫౌండేషన్ వారు ట్రైనింగ్ సర్టిఫికెట్స్ ను మరియు మంచి పర్ఫామెన్స్ చేసిన విద్యార్థినిలను బహుమతులను అందజేయడం జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ విద్యార్థినిలు డిగ్రీ అనంతరం మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగాలు అవకాశాలకు దోహదపడుతుందని బస్ రెడ్డి



మెమోరియల్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం, చైర్మన్ శ్రీధర్ రెడ్డి , కరస్పాండెంట్ వివెన్ సత్యనారాయణ,డైరెక్టర్స్ రమేష్ రెడ్డి,సరళ దేవి,శ్లోక స్కూల్ ప్రిన్సిపాల్ కవితా లు విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మన్సూర్ అహ్మద్ మాట్లాడుతూ నాంది ఫౌండేషన్ నిర్వహించిన శిక్ష కార్యక్రమం ద్వారా కళాశాల విద్యార్థులు మల్టీ నేషనల్ కంపెనీలకు కావలసిన స్కిల్స్ ను విద్యార్థులకు అందజేయడం ద్వారా విద్యార్థినిలు స్టేజ్ ఫియర్ కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రజెంటేషన్ స్కిల్స్ మరియు రీజనింగ్ ఆప్టిట్యూడ్స్ నందు నైపుణ్యం సాధించారు. ఈ స్కిల్స్ ద్వారా డిగ్రీ అయిపోయిన వెంటనే మల్టీ నేషనల్ కంపెనీల యందు ఉద్యోగాలు సాధించుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ సిబ్బంది హరికుమార్,శ్రీనివాసులు కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం శ్రీనివాసులు మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !



ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే

వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

## దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి

## ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి



హైదరాబాద్: సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ధ రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ధ ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.

# విశాఖవాసుల కొంగుబంగారం కనకమహాలక్ష్మి అమ్మవారు



విశాఖపట్టణం: శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం.

కనకమహాలక్ష్మీ అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు. అమ్మవారికి గురువారం ప్రీతికరమైన రోజు. ఆ రోజున తెల్లవారినది మొదలు రాత్రి వరకు అమ్మను దర్శించి పసుపు, కుంకుమలతో పూజించి నారికేళం సమర్పించడానికి వచ్చే భక్తులకు అంతుండదు.

# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు

**యూరియా కష్టాలతో రైతుల కుదేలు**



నిజామాబాద్: జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. అయతే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ

చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గ చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు.జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరఫున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# జిల్లాల్లో కదులుతున్న బిఆర్‌ఎస్ పునాదులు

**ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు**

హైదరాబాద్: పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్‌ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది.

నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్‌ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్‌ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో

జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్‌ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న



అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే పలువురు బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మాత్రం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం.పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే అవినీతి కేసుల్లో కెటిఆర్, హరీష్ రావులు అరెస్ట్ అయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చు.

# అదరగొట్టిన ఎస్బీఐ.. భారీగా పెరిగిన లాభాలు..

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యూ3 ఫలితాల్ని ప్రకటించింది. నికర లాభం ఏకంగా 84 శాతానికిపైగా పెరిగింది. ఆదాయం కూడా పెరిగింది. అయితే ఇదే సమయంలో ఎస్బీఐ మంచి ఫలితాలు నమోదు చేసినప్పటికీ.. స్టాక్ ధర మాత్రం పడిపోయింది. గత కొద్ది రోజులుగా కూడా ఈ షేర్ ధర పతనమైంది.

దేశంలోని దిగ్గజ కంపెనీలు వరుసగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని ప్రకటిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ కంపెనీలు ఫలితాల్ని వెల్లడించగా.. తర్వాత బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు




కూడా ఫలితాల్ని వెల్లడించాయి. తాజాగా దేశంలోని ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. ఎస్బీఐ కూడా అక్టోబర్- డిసెంబర్ క్వార్టర్ ఫలితాల్ని విడుదల చేసింది. క్యూ3లో ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 84.32 శాతం పెరిగి రూ. 16,891 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఈ సమయంలో లాభం కేవలం రూ. 9,164 కోట్లుగానే ఉండేది. దీంతో ఈసారి భారీగా పెరిగిందని చెప్పొచ్చు. ఈ లాభం.. అంచనాల్ని మించింది.

ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ. 41,446 కోట్లుగా వచ్చింది. ఏడాది కిందట ఇదే సమయంలో వడ్డీ ఆదాయం రూ. 39,816 కోట్లుగా ఉంది. మరోవైపు టాక్స్ తర్వాత లాభం రూ. 16,891 కోట్లుగా వచ్చింది. ఇక్కడ అంచనాల్ని తప్పినట్లు తెలుస్తోంది. ఇక బ్యాంకు.. ఉద్యోగులపై వెచ్చించే ఖర్చులు 17 శాతం తగ్గి రూ. 16,074 కోట్లకు చేరింది. ఎస్బీఐ డొమెస్టిక్ లోన్స్ 14.06 శాతం మేర పెరిగాయి. ఏడాది కిందటి నుంచి పోలిస్తే ఇలా ఉండగా.. కిందటి త్రైమాసికం అంటే జులై- సెప్టెంబర్ త్రైమాసికం ఫలితాలతో చూస్తే లాభం 8 శాతం తగ్గడం గమనార్హం. ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 10 శాతం పెరిగి రూ. 1.17 లక్షల కోట్లుగా ఉంది.

ఎస్బీఐ ఈ సమయంలో మంచి ఫలితాలే నమోదు చేసినప్పటికీ.. మరోవైపు స్టాక్ నెగెటివ్‌లో ట్రేడవుతోంది. కిందటి సెషన్లో రూ. 766.05 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలో స్వల్ప లాభాల్లోనే ట్రేడయినప్పటికీ తర్వాత మార్కెట్లు నష్టపోతున్న క్రమంలో.. మరోవైపు ఫలితాల నేపథ్యంలో ఈ స్టాక్ పడిపోతూ వచ్చింది. ప్రస్తుతం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎస్బీఐ షేర్ ధర 1.75 శాతం నష్టంతో రూ. 752.65 వద్ద ఉంది. ఇంట్రాడేలో రూ. 751.05 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 912 గా ఉంది. బ్యాంక్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 6.72 లక్షల కోట్లుగా ఉంది. ఈ బ్యాంక్ స్టాక్.. గత5 రోజులు, నెల, 6 నెలల సమయంలో చూస్తే ప్రతికూల ఫలితాల్నే అందిస్తోంది. ఏడాదిలో మాత్రం 15 శాతం పెరగ్గా.. ఐదేళ్లలో చూస్తే 130 శాతానికిపైగా పుంజుకుంది.

# బడ్జెట్ తర్వాత కూడా.. సుకన్య వంటి పథకాల్లో పెట్టుబడి పెట్టాలా?



2025: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2025లో ఆదాయపు పన్నులకు సంబంధించి సంచలన నిర్ణయం తీసుకుంది. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది. దీంతో కొత్త పన్ను విధానంలోకి మారతారు. యూనియన్ బడ్జెట్ 2025లో కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. రూ.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించారు. ఈ నిర్ణయం మరింత మంది ట్యాక్స్ పేయర్లు పాత పన్ను విధానం నుంచి కొత్త పన్ను విధానంలోకి మారేందుకు ప్రోత్సహిస్తుంది. అయితే, పాత పన్ను విధానంలో ఉంటే వివిధ పన్ను మినహాయింపులు, డిడక్షన్లు కొత్త విధానంలో ఉండవు. అయినప్పటికీ రూ.12 లక్షల వరకు రిబేట్, స్టాండర్డ్ డిడక్షన్ కల్పించడం గమనార్హం. దీంతో 97 శాతం మంది ట్యాక్స్ పేయర్లు కొత్త విధానంలోకి మారే అవకాశం ఉందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ ఇటీవలే వెల్లడించారు. సాధారణంగా సెక్షన్ 80సీ ద్వారా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వంటి పెట్టుబడులపై రూ.1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంటుంది. అలాగే సెక్షన్ 80డీ ద్వారా ఆరోగ్య బీమాపై గరిష్ఠంగా రూ.50 లక్షల మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80సీసీసీ ద్వారా పెన్షన్ ఫండ్ కంట్రిబ్యూషన్‌పై ట్యాక్స్ డిడక్షన్స్ ఉంటాయి. హెమ్ లోన్ వడ్డీ, హెచ్‌ఆర్‌ఏ మినహాయింపులు వంటివి పాత పన్ను విధానంలో ఉంటాయి. కానీ, కొత్త పన్ను విధానంలో ఇవేవీ ఉండవు. చిన్న మొత్తాల పొదుపు పథకాలైన పీపీఎఫ్, ఎన్ఎస్సీ, ఈఎల్ఎస్ఎస్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్న ట్యాక్స్ పేయర్లకు ఎలాంటి ప్రోత్సాహకాలు కల్పించే పాత పన్ను విధానంలో కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ స్కీమ్స్ అన్నీ సెక్షన్ 80సీ కిందకు వస్తాయి. రూ.1.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. 2020లో కొత్త పన్ను విధానం ప్రవేశపెట్టినప్పటి నుంచి చూసుకుంటే పాత విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ, కొత్త విధానంలోకి మారిన వారికి ప్రతి ఏడాది భారీ ఊరట కల్పిస్తున్నారు. పన్ను శ్లాబుల్లో మార్పులు, ట్యాక్స్ మినహాయింపుల పెంపు వంటివి ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ 2025 తర్వాత కూడా చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులు కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై చాలా మంది ట్యాక్స్ పేయర్లు ఆయోమయంలో పడ్డారు. చాలా మంది కొత్త పన్ను విధానంలోకి మారిన తర్వాత పెట్టుబడులు పెట్టడం మానేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఆర్థిక నిపుణులు పలు విషయాలు వెల్లడించారు. ట్యాక్స్ సేవింగ్ ప్రయోజనాలు లేనప్పటికీ ఆయా పథకాల్లో పెట్టుబడులు కొనసాగించాలని చెబుతున్నారు. ఈ పొదుపు పథకాలను ఎంచుకోవడం కేవలం పన్ను ఆదా కోసం మాత్రమే ఉండకూడదంటు న్నారు. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ఇప్పటికీ సురక్షితమైన, స్థిరమైన రిటర్నులు అందిస్తాయని గుర్తు చేశారు.

బడ్జెట్ తర్వాత ట్యాక్స్ పేయర్లకు తమ పెట్టుబడి నిర్ణయాలపై మరింత సౌలభ్యం ఏర్పడిందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ట్యాక్స్ సేవింగ్ పథకాలే కాకుండా ఇతర పొదుపు పథకాలను ఎంచుకునేందుకు అవకాశం లభించిందని, తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవచ్చంటున్నారు. దీంతో ట్యాక్స్ సేవింగ్ స్కీమ్స్ ఈఎల్ఎస్ఎస్ వంటి మూడేళ్ల లాకిన్ పీరియడ్ లేదా 15 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉన్న పీపీఎఫ్ కాకుండా ఇతర పథకాలనూ ఎంచుకోవచ్చని చెబుతున్నారు. ఏదైనా ట్యాక్స్ బెనిఫిట్స్ కోసమే ఆలోచించకూడదని, ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుడులను కొనసాగించాలంటున్నారు.

## నైపుణ్యం, వికేంద్రీకరణ, వ్యాపార సామర్థ్యాల

# పెంపుపై దృష్టి పెట్టండి

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్
- ఘనంగా మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025




**హైదరాబాద్, :**నైపుణ్యం, వికేంద్రీకరణ, వ్యాపార సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం (ఐ అండ్ సీ), సమా చార సాంకేతికత (ఐటీ) విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల (జీసీసీ) వృద్ధి కోసం ప్రభుత్వంతో వ్యాపార ప్రముఖులు చర్చించేందుకు హైదరాబాద్‌లోని షెరటన్ హెూటల్‌లో మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025 నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్ కు అధ్యక్షత వహించిన జయేశ్ మాట్లాడుతూ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఆర్థిక వృద్ధికి మూలమ న్నారు. ఇవి మా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన వృద్ధి శక్తిగా మారాయన్నారు. ఇటీవల బడ్జెట్‌లో జాతీయ స్థాయిలో దీనిపై ఒక విధానం అమలు చేయను న్నట్లు వెల్లడించామన్నారు. హైదరాబాద్ అన్ని వృద్ధి ప్రమాణాలలో దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. దీనికి గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల సహకారం ఎంతో ఉందని చెప్పారు. వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టైర్-2 సిటీల పాలసీ ద్వారా హైదరాబాద్ వెలుపల కంపెనీలు ఏర్పాటు చేస్తే ప్రోత్సాహ కాలు అందిస్తున్నట్టు తెలిపారు. తూర్పు హైదరాబాద్‌లోని మేడ్చల్, దక్షిణ హైదరాబా ద్‌లోని మల్లంపేట ప్రాంతాలను ప్రస్తా విస్తూ..ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. వ్యాపార సంస్థలు తమ ఉద్యోగులను ఈ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మూవ్ ఇన్ సింక్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో దీపేశ్ అగర్వాల్ మాట్లాడుతూ 2030 నాటికి భారతీయ గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల మార్కెట్ 100 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. ఇప్పటికే 30 శాతం పైగా గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఇతర నగరాల కంటే హైదరాబా ద్‌ను ప్రాధాన్యతగా ఎంచుకున్నాయని తెలిపారు. హ్యూమనైజ్ వ్యవస్థాపకుడు, సీఈవో జగదీష్ మిత్ర మాట్లాడుతూ 2030 నాటికి 2,400 గ్లోబల్ కెపాసిటీ సెంటర్లకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనున్నదని తెలిపా రు. ఇప్పటికే గ్లోబల్ కెపాసిటీ సెంటర్లకు ముఖ్యమైన ఇన్నోవేషన్ హబ్‌గా మారింద న్నారు. హ్యూమనైజ్ సహా వ్యవస్థాపకుడు, సీఈవో జగదీష్ మిత్ర, లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ ఇండియా సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ శిరీషా ఓరుగంటి మధ్య ఫైర్‌సైడ్ చాట్ జరిగింది. భారతదేశం లోని వ్యాపారా లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ పాత్రపై చర్చించారు. ఈ చర్చలో ఎవర్నార్త్ హెల్త్ సర్వీసెస్ ఇండియా మేనేజిం గ్ డైరెక్టర్ అశోక్ వెంకటాచలం, జీసీసీ సైట్ లీడర్, కెన్వ్యూ సొల్యూషన్స్ ఇండియా జీసీసీ వీపీ, మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ పునేయాని, కార్లైన్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రకాశ్ దేవరకొండ, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ వీపీ, మేనేజింగ్ డైరెక్టర్ హరికృష్ణ వర్మ నడింపల్లి, హ్యూమ నైజ్ సహ వ్యవస్థాపకుడు రాజారాయ్ పాల్గొన్నారు.

# పనామా కాలువపై అమెరికాకు రాయితీ అంతా ఉత్తదే..

పనామా కాలువలో ప్రయాణించే అమెరికా నౌకలకు ఆ దేశం ఎలాంటి ఫీజు తీసుకోవడం లేదని చెబుతూ అగ్రరాజ్యం అమెరికా విదేశాంగ మంత్రి తాజాగా పోస్ట్ పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అదేమీ లేదని.. తాను అమెరికాకు ఎలాంటి రాయితీ కల్పించలేదంటూ తాజాగా పనామా కెనాల్ అథారిటీ సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అగ్రరాజ్యం అమెరికాకు చెందిన యుద్ధ నౌకలు.. పనామా కాలువపై నుంచి ప్రయాణిస్తే ఎలాంటి ఫీజును తీసుకోమని ఆ దేశం చెప్పిందంటూ యూఎస్ తాజాగా ప్రకటించింది. ముఖ్యంగా అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలుపగా.. ఇదంతా నిజమేనంటూ అమెరికా విదేశాంగ కూడా ధ్రువీకరించింది. కానీ దీనిపై తాజాగా పనామా కెనాల్ అథారిటీ స్పందించింది. అలాంటిదేమీ లేదని.. తామేమీ అమెరికాకు రాయితీ కల్పించలేదని స్పష్టం



చేసింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ మరీ.. అమెరికా యుద్ధ నౌకలు పనామా కెనాల్‌పై ప్రయాణిస్తే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని వివరించింది. ఇందుకు ఆ దేశం కూడా ఒప్పుకుందని వెల్లడించింది. ఇది నిజమేనంటూ అమెరికా విదేశాంగ శాఖ కూడా క్లారిటీ ఇవ్వగా.. అంతా నిజమేనని భావించారు. కానీ తాజాగా ఇదంతా అబద్ధం అని.. పనామా కెనాల్ అథారిటీ తేల్చి చెప్పింది. పనామా అమెరికాతో ఎలాంటి ఒప్పందమూ చేసుకోలేదని వివరించింది.

ముఖ్యంగా పనామా కెనాల్ నిర్వహణ బాధ్యత తమవద్దే ఉంటుందని.. టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివన్ని తమ పరిధిలోకే వస్తాయని వెల్లడించింది. ఇప్పటి వరకు తాము పనామా కాలువకు సంబంధించిన ఎలాంటి సవరణలు చేయలేదని.. ముఖ్యంగా యూఎస్‌కు ఎలాంటి రాయితీ కల్పించలేదని ప్రకటించింది. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. అసలు అమెరికా ఇలా ఎందుకు చెప్పిందని ఆలోచిస్తున్నారు.

ప్రపంచ వాణిజ్యానికి ఎంతో కీలకం అయిన ఈ జల మార్గాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ఎన్నో ఏళ్లుగా కలలు కంటుకున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడే ఈ విషయాన్ని తెలిపిన అతడు.. మరోసారి అధికారం చేతిలోకి రావడంతో కలను సాధించుకోవాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం 51 మైళ్లు (82 కిలో మీటర్లు) కల్గిన ఈ పనామా కాలువ అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

అయితే ఈవారంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో లాటిన్ అమెరిగా దేశాల్లో పర్యటించబోతున్నారు. ఈ సందర్భం గానే కెనాల్‌పై చైనా నియంత్రణల్లో తక్షణమే మార్పులు తీసుకు రావాలని ఒత్తిడి చేయబో తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆ దేశం చర్యలు తీసుకోకపోతే తామే ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందని కూడా అమెరికా భావిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే రూబియో పనామా అధ్యక్షుడు జాస్‌రౌల్‌తో పాటు కాలువ నిర్వాహకుడు రికార్టే వాస్క్వేజ్ మోరేల్స్‌ను కలిశారు.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత..

సాధారణంగా కోళ్లను దొంగిలించే వాళ్లను చూస్తానే ఉంటాం. అయితే ఇప్పుడు అమెరికాలో మాత్రం కోడి గుడ్లను దొంగతనం చేశారు. అది కూడా ఒకటో రెండో గుడ్లు కాదు.. ఏకంగా లక్ష గుడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. వినడానికి చాలా ఫన్నీగా ఉన్నా.. ఈ ఘటన నిజంగానే జరిగింది. ప్రస్తుతం అమెరికాలో గుడ్ల కొరత అక్కడి వారిని వేధిస్తుండగా.. కొందరు దాన్ని ఆసరాగా చేసుకుని.. లక్ష గుడ్లు చోరీ చేయడం తీవ్ర దుమారానికి కారణం అవుతోంది. అసలు అమెరికాలో గుడ్ల కొరత ఎందుకు వచ్చింది. ఈ దొంగతనం ఎలా జరిగింది అనేది ఈ స్టోరీలో చూద్దాం.

అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపో యిందని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే గుడ్లు దొంగతనం జరగడం గమనార్హం. ఏకంగా 1 లక్ష గుడ్లను దుండగులు ఎత్తుకెళ్లినట్లు తాజాగా పోలీసులకు ఫిర్యాదు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరత నెలకొనగా.. ఇప్పుడు ఏకంగా లక్ష గుడ్లు దొంగతనానికి గురి కావడం సంచలనంగా మారింది.

పెన్సిల్వేనియా రాష్ట్రంలోని గ్రీన్‌క్యాసెల్ నగరంలో ఉన్న పీట్ అండ్ గ్యారీస్ ఆర్గానిక్స్ ఎల్ఎల్‌సీ సంస్థకు చెందిన లక్ష గుడ్లు మాయం అయ్యాయి. రిటైల్ షాపులకు సరఫరా చేసేందుకు గుడ్లను లారీల్లో లోడ్ చేయగా.. ఆ లోడ్ నుంచి దొంగలు కోడి గుడ్లను ఎత్తుకెళ్లినట్లు సదరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. చోరీ అయిన గుడ్ల విలువ 40 వేల డాలర్లు అని.. అయితే ఇది మన భారత కరెన్సీలో దాదాపు రూ.35 లక్షలు ఉంటుందని తెలుస్తోంది.

గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరతతో అమెరికావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2 ఏళ్ల క్రితం డజన్ గుడ్లు ఒక డాలర్ అంటే మన కరెన్సీలో రూ.84 ఉండగా.. ఇప్పుడు అదే డజన్ గుడ్ల ధర ఏకంగా 7 డాలర్లు అంటే దాదాపు రూ.590 పలుకుతున్నట్లు చెబుతున్నారు. గుడ్ల కొరత కారణంగానే ఒక్కసారిగా వీటి ధర అమాంతం పెరిగిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక అమెరికాలో గుడ్ల ధరలు పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి బర్డ్‌ఫ్లూ కాగా.. మరొకటి పెరుగుతున్న గుడ్ల డిమాండ్. గత 2 ఏళ్లుగా అమెరికాలోని పలు ప్రాంతాల్లో క్రమంగా బర్డ్‌ఫ్లూ ప్రభావం



పెరుగుతూ వస్తోంది. గత దశాబ్దకాలంలోనే ఇంతటి భారీ స్థాయిలో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాపించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. గతనెలలో లూసియానా రాష్ట్రంలో మనుషులకు కూడా ఈ ప్రాణాంత కరమైన స్థాయిలో ఉండే బర్డ్‌ఫ్లూ వేరియంట్‌ను డాక్టర్లు కనుగొన్నారు. దీంతో పౌల్ట్రీ యజమానులు.. ప్రతి నెలా లక్షలాది కోళ్లను చంపేస్తున్నారు. 2022లో బర్డ్ ఫ్లూ కారణంగా 10.4 కోట్ల గుడ్లు పెట్టే కోళ్లు చనిపోయాయని యునైటెడ్ ఎగ్ ప్రొడ్యూసర్స్ వెల్లడించింది. ఇవే కాకుండా గతేడాది అక్టోబర్‌లో 29 లక్షల కోళ్లు చనిపోయాయని.. ఈ కారణంగానే అమెరికాలో ప్రస్తుతం గుడ్ల కొరత ఏర్పడినట్లు చెబుతున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ తినలేని అమెరికన్లు మొత్తం.. ఇప్పుడు గుడ్లు తినడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని.. అందుకే గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. గుడ్ల ధరలు భారీగా పెరుగుతుం డటంతో గుడ్లతో తయారు చేసే వంటకాల ధరలను కూడా రెస్టారెంట్లు, హెూటళ్లు పెంచుతున్నాయి.

**అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపోయిందని అధికారులు వెల్లడించారు.**

# భారత్‌తో సంప్రదింపులపై పాక్ ప్రధాని సన్నాయినొక్కులు!

దేశ విభజన జరిగిన 75 ఏళ్లు గడిచినా.. ఇప్పటికీ కశ్మీర్ అంశం రగులుతూనే ఉంది. దాయాది పాకిస్థాన్.. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి భారత్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఈ కుట్రలను భారత్ తిప్పికొడుతూ.. పాక్ తీరును ఐరాస వంటి వేదికలపై ఎండగడుతోంది. కశ్మీర్‌లో అంగుళం భూమి కూడా వదులుకోబోమని... అది ఎప్పటికీ మా దేశంలో అంతర్భాగమేనని భారత్ కుండ బద్దలు కొడుతోంది. ఇందులో ఇతరుల జోక్యాన్ని సహించబోమని చెప్పింది. దాయాది పాకిస్థాన్ మరోసారి శాంతి మంత్రం వల్లించింది. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకో వాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. కానీ, ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పసన్నాయి నొక్కులు నొక్కింది. 'కశ్మీర్ సంఘీభావ దినం' సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశాల్లో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 ఆగస్టు 5 నాటి ఆలోచన నుంచి భారత్ బయటకు రావాలని కోరారు. అయితే, ఐరాసకు చేసిన వాగ్దానం నేరవేర్చుతూ కశ్మీర్ సహా అన్ని సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని షెహబాజ్ అన్నారు. పరోక్షంగా భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దును పాక్ ప్రధాని ప్రస్తావించడం గమనార్హం. 'కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికార హక్కు లభించే వరకు పాకిస్థాన్ దృఢమైన నైతిక, దౌత్య, రాజకీయ మద్దతును అందిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు, 'కశ్మీర్ సమస్యకు ఏకైక పరిష్కారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం ప్రకారం స్వయం నిర్ణయాధికార హక్కు మాత్రమే' అని కూడా ఆయన తెలిపారు.


# రెండు పౌర విమానాలు ఢీ..

అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా విమాన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవలే మూడు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలు ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో ప్రమాదం జరిగింది. సియాటెల్-టకోమా విమానాశ్రయంలో రెండు పౌర విమానాలు ఢీకొనగా.. అదృష్ట వశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టమూ సంభవించలే దు. కాకపోతే ఇందుకు సంబంధించిన వీడియో మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. అలాగే ప్రమాద సమయంలో రెండు విమానాల్లోనే పెద్ద ఎత్తున ప్రయాణికులు ఉండగా.. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఈమధ్య కాలంలో అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా విమాన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవలే మూడు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రెండు పౌర విమానాలు ఢీకొన్నాయి. విమానాశ్రయంలోనే ఈ ప్రమాదం సంభవించగా.. ఆ సమయంలో రెండు విమానాల్లోనూ పెద్ద ఎత్తునే ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అమెరికా వాషింగ్టన్‌లోని సియాటెల్ నగరంలో తాజాగా మరో విమాన ప్రమాదం జరిగింది. సియాటెల్-టకోమా అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం రోజు ఉదయం 10.17 గంటల సమయంలో డెల్టా ఎయిర్ లైన్స్, జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలు ప్రమాద వశాత్తు ఢీకొన్నాయి. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 విమానం 142 మంది ప్రయాణికు లతో సియాటెల్ నుంచి మెక్సికోలోని ప్యూర్టో వర్లర్టాకు వెళ్లాల్సి ఉండగా రన్‌వేపై సిద్ధంగా ఉంది.

అదే సమయంలో జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం 172 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బందితో జపాన్‌లోని నరిటా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వచ్చి సియాటెల్‌లో ల్యాండ్ అయింది. ఈక్రమంలోనే టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న డెల్టా ఎయిర్ లైన్స్ విమానం తోక భాగాన్ని జపాన్ విమానం రెక్కలతో ఢీకొట్టింది. ప్రమాద విషయం గుర్తించిన రెండు విమానాల్లోని సిబ్బంది వెంటనే.. సదరు విమానాల నుంచి ప్రయాణికులను కిందకు దింపేశారు. అదృష్టవశాత్తు ఎలాంటి ఘోర ప్రమాదమూ జరగలేదు.

# అటుకులని అలా తింటూ.. ఇలా బరువు తగ్గండి..




అటుకులు.. చాలా మంది ఈజీగా చేసే స్నాక్స్‌లో అటుకులు కూడా ఒకటి. వీటితో పోహా, పాలల్లో కలిపి తినడం, దోశ, ఇడ్లీ పిండిల్లో కూడా వాడతారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఇవన్నీ మనకు తెలియకుండానే వీటిని ఇన్నిరోజులుగా తింటున్నాం. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఫైబర్ కంటెంట్, ఐరన్ కంటెంట్, పొటాషియం వంటి వివిధ రకాల పోషకాలు శరీరానికి శక్తిని. కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తాయి.

ఇది ఇన్సులిన్ మోతాదు మెరుగైన వినియోగాన్ని కూడా నిర్ధారిస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారాన్ని అనుసరించాలనుకునేవారికి అటుకులు బెస్ట్ ఆప్షన్.

కార్బోహైడ్రేట్స్ మన బాడీకి లభించే అత్యుత్తమ పోషకాల్లో ఒకటి. ఇది మన శరీర శక్తి స్థాయిలను పెంచుతుంది. మన శరీరాన్ని సైడ్ ఎఫెక్ట్స్‌కి దూరం చేస్తుంది. అటుకుల్లో ఎక్కువగా కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది బాడీ వెయిట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బరువు నియంత్రణలో అలాగే ఆక్సీకరణ ఒత్తిడిని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. ప్రాసెస్డ్ కార్బోహైడ్రేట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి. మంచి కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఉదయాన్నే అటుకులతో తయారైన పోహా, దద్దోజనం వంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ అవుతుంది. అటుకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఈ అటుకులతో పండ్లు, కూరగాయలు, పెరుగు వంటివి కలిపి కూడా తీసుకోవచ్చు. అదే విధంగా , ఆరోగ్య నిపుణురాలు రిచా గంగాని ప్రకారం ఈ అటుకులు ఆరోగ్యానికి చాలా మంచిది. పోహా తిన్నప్పుడు త్వరగా జీర్ణమవ్వదు. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అదే విధంగా, దీనిని పోహాలా చేసుకుని తినొచ్చు. అందులో ఎక్కువగా కూరగాయలు, పల్లీలు, బఠానీలు వేయాలి. అప్పుడు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇక వీటితో పాటు పాలు, పెరుగు కలిపొచ్చు. వీటితో పాటు పండ్లు కలిపి తినొచ్చు. కాబట్టి తక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అదే విధంగా తక్కువ పరిమాణంలోనే తీసుకోవడం మంచిది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# ఈ 5 ఆహారాలు న్యాచురల్ స్కిన్‌కేర్‌గా పని చేస్తాయ్..!



సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్ కచ్చితంగా ఉండాల్సింది. వేసవికాలం, వర్షాకాలం.. ఏ సీజన్ అయినా సన్‌స్క్రీన్ కచ్చితంగా అప్లై చేసుకోవాలి. ముఖానికి ట్యాన్ పట్టకూడదన్నా, ఎండ ప్రభావానికి చర్మం పాడవకూడదన్నా... సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవడం తప్పనిసరి. మనం సన్‌స్క్రీన్‌కు చాలా ఖర్చు చేస్తూ ఉంటాం. అయితే, మనం తీసుకునే ఆహారం కూడా సన్‌స్క్రీన్‌లా రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహారం పదార్థాలు.. విపరీతమైన వేడిని నివారించడంలో, మన చర్మాన్ని లోపల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మనం తీసుకునే ఆహారం.. చర్మ సంరక్షణకు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక నీటి కంటెంట్ ఉన్న ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని సోడియం, పొటాషియం, మాంగనీస్ కోల్పోయిన ద్రవం, పోషకాలను తిరిగి నింపడానికి తోడ్పడుతుంది. అధిక వాటర్ కంటెంట్ ఉన్న ఆహారాలు.. మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. సూర్యుని రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి, చర్మం టాన్ అవ్వకుండా కాపాడుతుంది, ఇది చర్మశుద్ధి, ఇతర అనారోగ్యాలను నివారిస్తుంది.






నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యూవీ కిరణాలను నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీరాడికల్స్ కారణంగా.. చర్మ కణాలు దెబ్బతినకుండా రక్షిస్తుంది.

గ్రీన్ టీలో మెండుగా ఉండే రెసిపెరిట్రాల్ పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంట్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, అమైనో యాసిడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడతాయి. శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తుంది. అలర్జీలతో పోరాడుతుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు.. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

మజ్జిగలో పోషకాలు అధికంగా ఉంటాయి. మజ్జిగలో సోడియం, క్యాల్షియం మూలకాలు మెండుగా ఉంటాయి. వీటితోపాటు ప్రొటీన్లు, మినరల్స్ కూడా. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని, పోషకాలను అందిస్తాయి. మజ్జిగ శరీరంలో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపించేస్తుంది. అలాగే జీవక్రియ రేటును పెంచి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. దీనిలోని పోషకాలు సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది ముడతలు, ఫైన్ లైన్లను నివారిస్తుంది.

టమాటాలోని లైకోపీన్, రేడియేషన్‌లను గ్రహిస్తుంది. సన్‌బర్న్ ప్రమాదాలను నివారిస్తుంది. టమాటాలోని యాంటీఆక్సి డెంట్లు.. సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

కొబ్బరి నీళ్లను సహజమైన మాయిశ్చరైజర్ అని పిలుస్తుంటారు, ఇది చర్మానికి పోషణ అందిస్తుంది. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే చర్మం మృదువుగా, తేమగా ఉంచుతాయి. కొబ్బరి నీళ్లలోని పోషకాలు.. చర్మంలోని మలినాలను తొలగించి స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఫ్యాషన్‌గా కనిపించాలనుకుంటే...




ఫ్యాషన్ ప్రపంచంలో ఆడవారికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి వయసు పెరిగినా కూడా చూడడానికి ఫ్యాషన్‌గా కనిపించాలని వారు ఎంచుకునే ప్రతి వస్తువును అందంగా యూనిక్‌గా ఉండాలని చూసుకుంటుంది.

మరీ ముఖ్యంగా యాక్సెసరీస్, బట్టల ఎంపిక విషయంలో కొన్ని టిప్స్ ఫాలో అవుతారు. ఇందులో మహిళలు ధరించే నగలు, హెయిర్ స్టైల్స్, హ్యాండ్ బ్యాగ్స్, బట్టలు, వాచెస్, హై హీల్స్ ఇలా ఎన్నో.. ఎన్నెన్నో ఉంటాయి. అయితే.. ఇలాంటి వాటిలో మరికొన్ని వస్తువులు కూడా మీరు ఫ్యాషన్‌గా కనిపించేందుకు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం.

గతంలో ఒడ్డాణాలు ఉండేవి. అవే కాస్త మోడ్రన్‌గా మారి స్లిమ్ బెల్ట్, హిప్ బెల్ట్‌గా వచ్చాయి. దీని వల్ల బాడీషేప్ చక్కగా కనిపిస్తుంది. అటూ సాంప్రదాయమైన డ్రెస్సెస్, ఇటు మోడ్రన్ డ్రెస్సెస్.. ఇలా ఎలాంటి డ్రెస్సెస్‌పైనా కూడా సెట్ అయిపోతాయి. ఇవి బ్లేజర్స్‌పై కూడా బాగుంటాయి. ప్రజెంట్ మార్కెట్లో చాలా మోడల్స్, మెటల్స్ ఇలా ఎలా అయినా దొరుకతాయి. అయితే బ్లేజర్స్‌పై వాడాలంటే బ్లాక్, హాఫ్ వైట్‌లోవి ఎంచుకోవచ్చు.

చీరలు కట్టుకున్నప్పుడు ఇలా రెడీ అయితే లుక్ అదిరిపోద్ది.. సన్ గ్లాసెస్ అటూ ఫ్యాషన్‌గా కనిపిస్తూనే ఇటు కళ్ళని కూడా కాపాడుతుంది. ఇది చాలా మంది కేవలం బీచెస్‌కి వెళ్ళినప్పుడు మాత్రమే పెట్టుకుంటారు. కానీ, అలా కాదు ఎండలో బయటికి వెళ్ళినప్పుడు ఎప్పుడైనా వేసుకోవచ్చు. అయితే, అందుకోసం మీరు చక్కగా మీకు సూట్ అయ్యే సన్ గ్లాసెస్‌ని ఎంచుకోవచ్చు. వాచెస్ కూడా మీ ఫ్యాషన్ ట్రెండ్‌ని పెంచుతాయి. మనలో చాలా మంది డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే వాచెస్‌ని పెట్టుకుంటారు. దీని వల్ల మరింత ఫ్యాషన్‌గా కనిపిస్తారు. అందుకోసం మీరు మంచి అందమైన, బ్రాండెడ్ వాచెస్ ఎంచుకోవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది స్మార్ట్ వాచెస్ వాడుతున్నారు. అలా అయినా వాడొచ్చు. లేదా బ్రాస్‌లెట్స్‌ని కూడా ట్రై చేయొచ్చు అదే విధంగా నెక్‌పీస్, బ్యాంగిల్స్, చెవిపోగులు కూడా మనల్ని ఫ్యాషన్ ఐకానిక్‌గా కనిపిస్తాయి. చెవులు, చేతులు, మెడపై ఇలా వీటిని కూడా స్టేట్‌మెంట్ పీసెస్ ఎంచుకోండి. ముక్కెర పెట్టుకోవాలనుకుంటున్నారా.. ఇలాంటివి బావుంటాయ్.. హ్యాండ్ బ్యాగ్స్.. హ్యాండ్ బ్యాగ్స్ అనేవి కూడా మీ ఫ్యాషన్‌ని ఎలివేట్ చేస్తాయి. కాబట్టి, మంచి హ్యాండ్ బ్యాగ్ ట్రై చేయండి. ఇందులో బ్రాండ్‌వి అయితే బావుంటాయి. అందుకోసం డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదండి.. మన బడ్జెట్‌ని కూడా ఎంచుకోవచ్చు. అదే విధంగా, ఒకటే బ్యాగ్ కాకుండా ఓ రెండు మూడు కొని పెట్టుకోండి. అవి అకేషన్‌ని బట్టి స్టైల్ చేయొచ్చు. ఇందులో మీ బ్యూటీ ప్రోడక్ట్స్‌ని కూడా ఈ బ్యాగులోనే పెట్టుకునేలా ప్లాన్ చేయండి. అందుకోసం ముందుగానే అన్ని ఆలోచించి వాటిని కొనడం మంచిది.

# పిల్లల్ని ఇలా అస్సలు కూర్చోనివ్వకండి..



మనం కూర్చునే పొజిషన్‌ని బట్టి కూడా హెల్త్ కండీషన్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలు ఒక్కోసారిఆకారంలో కూర్చుంటారు. అలాంటప్పుడు ఏం జరుగుతుంది.. ఏమైనా సమస్యలొస్తాయా.. రాకుండా ఏం చేయాలో తెలుసుకోండి.

పిల్లలకి ఎన్నో అలవాట్లు ఉంటాయి. వారు తెలిసి తెలియక చేసే కొన్ని పనులు పెద్దవారికి చాలా ఇష్టం. వారి బుజ్జి బుజ్జి మాటలు, బుడి బుడి నడకలు, కాస్త తింగరి చేష్టలు ఇలాంటివన్నీ కూడా వారు ఎదుగుతున్న క్రమంలో పెద్దవారు బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లలు కూర్చునే విధానంలో చాలా కొత్తదనం ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కోలా కూర్చుంటారు. అలా కూర్చునే విధానంలో %ఔ% ఆకారంలో కూర్చుంటారు. ఇది కాస్త వింతగా ఉన్నా మనకి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇలా పిల్లలు కూర్చోగలరు కానీ, పెద్దలు కూర్చోలేరు. పిల్లలు ఎంతసేపైనా ఇలా కూర్చోగలరు. కానీ, నిజానికి అస్సలు అలా కూర్చోకూడదని చెబుతున్నారు నిపుణులు. ఇలా కూర్చుంటే వెంటనే వారిని అలా కూర్చోకూడదని తెలియజేయాలి. ఏం జరుగుతుందంటే.. కొంత మంది పిల్లలు కాస్త తక్కువ సమయం ఇలా కూర్చుంటే.. మరికొంత మంది పిల్లలు ఎక్కువసేపు ఇలా కూర్చుంటారు. అయితే, ఇదే అలవాటుగా మారితే అది వారి శరీర ఆకృతి, కదలికలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇలా కూర్చున్నప్పుడు కండరాలు బలపడవు. ఎందుకంటే ఈ భాగంలోని కండరాలు ఎలాంటి పనిచేయవు. ఇలా కూర్చుంటే వెన్నెముక కండరాలు బలహీనమవుతాయి. ఈ పోశ్చర్ కారణంగా కండరాలు వంకరగా మారతాయి.

ఈ పోశ్చర్‌లో కూర్చున్న పిల్లలకి ఎముకలకి సంబంధించిన వ్యాధులు, యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ సమస్యలు, వెన్నునొప్పి మొదలైన సమస్యలొస్తాయి. కూర్చున్నప్పుడు బ్యాలెన్స్ తగ్గుతుంది. దీంతో ఎదుగుదల ఉండదు. నడిచేటప్పుడు పాదాల ఎదుగుదల ఉండదు. నడుము సమస్యలు, నడుము బలహీనంగా మారడం, కండరాల బలహీనమవ్వడం వంటి సమస్యలొస్తాయి. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలు, బ్రెయిన్ ఎదుగని పిల్లలు, తొడ కండరాల సమస్యలు ఉన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చుంటారు.

పిల్లలు ఇలా కూర్చున్నప్పుడు వెంటనే వారికి చెప్పి మామూలుగా కూర్చోమని చెప్పాలి. అదే విధంగా, బయటకి వెళ్ళి ఆడుకోమనండి. ఎక్కువసేపు ఒకే పోశ్చర్‌లో కూర్చోకుండా చూడండి. అవసరమనుకుంటే డాక్టర్స్ హెల్ప్ తీసుకోండి. పిల్లలు ఈ పొజిషన్‌లో కూర్చోకుండా చూడండి. ఒక్కసారిగా ఈ అలవాటుని దూరం చేయాలంటే కష్టం. కానీ, మెల్లిమెల్లిగా ఈ అలవాటుని దూరం చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# పిల్లలకి మసాజ్ చేసే ఆయిల్‌ని ఇంట్లోనే తయారుచేయండిలా




సాధారణంగా పిల్లలకి స్నానం చేయించే ముందు నూనెతో మసాజ్ చేస్తారు. దీని గురించి బయట నుంచి కొనుక్కొని మసాజ్ చేస్తారు. అలా బయట నుంచి తీసుకొచ్చింది కాకుండా ఇంట్లోనే పిల్లల జుట్టు, స్కిన్ పెద్దలతో పోలిస్తే డిఫరెంట్‌గా ఉంటాయి. వారు వాడే ప్రోడక్ట్స్‌లో ఏదైనా కెమికల్స్ ఉంటే అది స్కిన్, హెయిర్‌పై నెగెటివ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. పిల్లలకి బాత్ ఆయిల్స్ ప్రోడక్ట్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేడు మార్కెట్లో చాలా ప్రోడక్ట్స్ అందుబాబులో ఉంటున్నాయి. అవన్నీ కూడా ఎంత వరకూ సురక్షితమో తెలుసుకోవాలి. అందుకే, ఎలాంటి కెమికల్స్ లేకుండా ఇంట్లోనే తయారు చేయాలి.

బేబి హెయిర్ ఆయిల్‌ని తయారు చేసేందుకు ముందుగా ఆముదం తీసుకోండి. అదే విధంగా, స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఓ కప్పు తీసుకోండి. అందులో మీకు కావాలంటే ఓ చుక్క లావెండర్ ఆయిల్ కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. ఇలా తయారైన ఆయిల్‌ని బేబి స్కిన్, హెయిర్‌కి కూడా అప్లై చేయొచ్చు.




ఇవి గుర్తుపెట్టుకోండి.. ఈ నూనెని తయారు చేయడానికి మీరు కొబ్బరి నూనెతో పాటు ఆలివ్ ఆయిల్‌ని వాడినప్పుడు అవి స్వచ్ఛమైనవే తీసుకోవాలి. ఇందుకోసం కొబ్బరినూనెని ఇంట్లోనే తయారు చేయొచ్చు. ఇవి స్వచ్ఛంగా లేకపోతే చాలా చర్మ సమస్యలు వస్తాయి.

డబుల్ బాయిల్.. బేబి ఆయిల్ అప్లై చేసేటప్పుడు డబుల్ బాయిల్డ్ మెథడ్‌లో ఆయిల్‌ని వేడి చేయండి. చాలా మంది ఓ గిన్నెలో నేరుగా వేడి చేస్తారు. కానీ, అస్సలు అలా చేయొద్దు. డబుల్ బాయిల్ మెథడ్‌లో నూనె వేసి వేడి చేసి దాంతో మసాజ్ చేయండి. ఇలా తయారుచేసిన నూనెని ఓ గాజు సీసాలో ఉంచండి. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్టకపోవడమే మంచిది. అలాగే ఆయిల్‌ని ఎండలో పెట్టండి. పెద్దవారు ఏదైనా బ్యూటీ ప్రోడక్ట్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేస్తాం. కొంచెం తీసుకుని చేతికి రాస్తారు. అలానే ఇప్పుడు రాయండి. ఏం ఇబ్బంది లేకపోతే అప్పుడు మాత్రమే వాడండి. వాడే ముందు కూడా ఓ సారి వారి చేతిపై కాస్త రాసి చూడండి. ఎలాంటి సమస్య రాకపోతే అప్పుడు జుట్టుకి, చర్మంపై మసాజ్ చేసి స్నానం చేయించండి. అయితే ఎక్కువ రోజులు నూనెని వాడొద్దు. ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసిన నూనెని మాత్రమే వాడండి. అయితే, ఇవన్నీ కూడా స్వచ్ఛమైనవి వాడితే మరీ మంచిది.



# అబార్షన్ కావాలని ట్యాబ్లెట్స్ వాడుతున్నారా..



అబార్షన్ చేయించుకునేందుకు నేడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో ట్యాబ్లెట్స్ వేసుకోవడం కూడా ఓ పద్ధతి. దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. కొంతమంది పిల్లలు అప్పుడే వద్దనుకుంటారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అయినా ప్రెగ్నెంట్ అయితే.. ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి. అంతేకానీ, సొంత వైద్యం వాడొద్దు. వీటితో పాటు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వర్తుర్ మణిపాల్ హాస్పిటల్ గైనకాలజీ కన్సల్టెంట్ డా. హీరా మర్ది మాటల్లో తెలుసుకోండి. గర్భస్రావం అనేది గర్భంలో ఏర్పడిన పిండాన్ని తీసేయడం. ఇందుకోసం డాక్టర్స్ 10 వారాల వరకూ గర్భాన్ని తొలగించడానికి ట్యాబ్లెట్స్‌ని ఇస్తారు. దీని వల్ల గర్భస్రావం తగ్గుతుది. మొదటి ఏడు వారాల్లోపు మాత్రలతో గర్భాన్ని తొలగించడం అవుతుంది.ప్రకారం, మాత్రల్ని వాడి గర్భంలో 7 వారాల, 49 రోజుల్లోగా గర్భ స్రావం చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థల ప్రకారం, వైద్య గర్భ స్రావానికి 10 వారాల సమయం ఉంటుంది. కానీ, ఇది డాక్టర్స్ మాత్రమే పరీక్షించి చెబుతారు. సాధారణంగా, ఈ సందర్భంల ఎన్ని వారాలు గడిచిపోయాయో తెలుసుకోవడానికి లాస్ట్ పీరియడ్స్ గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్స్ ప్రకారం, మీరు నివసిస్తున్న ప్రదేశాలు బట్టి కూడా చట్టాలు భిన్నంగా ఉంటాయి. డాక్టర్స్ సూచించిన ప్రకారం మెడిసిన్ తీసుకుంటే మంచిది. అయితే, ఈ మెడిసిన్ తీసుకునేటప్పుడు మీరు కొన్ని సమస్యల్ని ఎదుర్కునే అవకాశం ఉంది. అవి హార్మోన్ల మార్పులు, తిమ్మిర్లు, నొప్పులు ఉంటాయి. పీరియడ్స్ టైమ్‌లో బ్లీడింగ్ నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు. రక్తస్రావం మరికొన్ని రోజులు ఎక్కువగా ఉండొచ్చు. కొందరికి విపరీతమైన వికారం, అలసట, బలహీనత కూడా ఉంటుంది. ఇది కొద్దిగా ఉంటాయి. చాలా రోజుల పాటు సమస్య ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. మీరు అబార్షన్ గురించి వెళ్ళినప్పుడు డాక్టర్స్ అవసరమైన చర్యలు తీసుకుంటారు.

# మదరాసికి రజనీకాంత్ ప్రశంసలు..



శివకార్తికేయన్ నటించిన 'మదరాసి' చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. ఏఆర్ మురగదాస్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాపై పలువురు సినీ ప్రముఖులు పోస్టులు పెట్టారు. తాజాగా కోలీవుడ్ సీనియర్ హీరో సూపర్ స్టార్ రజనీకాంత్ ఈ సినిమా చూసి శివకార్తికేయన్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన నటనను, యాక్షన్ సన్నివేశాలను రజనీకాంత్ మెచ్చుకున్నారు. అంతేకాకుండా శివ కార్తికేయన్ యాక్షన్ హీరోగా ఎదుగుతాడని రజనీకాంత్ ఆశీర్వదించారు. తన అభిమాన హీరో నుండి ప్రశంసలు రావడంతో శివకార్తికేయన్ సంతోషం వ్యక్తం చేశారు.

గతేడాది 'అమరన్' సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్టు అందుకుందుకున్న తమిళ హీరో శివకార్తికేయన్.. ఇప్పుడు లేటెస్టుగా 'మదరాసి' మూవీతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఎఆర్. మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ ఇటీవలే తెలుగు తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాజిటివ్ టాక్ తో నడుస్తోంది. తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ ఈ సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారు. శివకార్తికేయన్‌పై ప్రశంసలు కురిపించారు. రజనీకాంత్ 'మదరాసి' సినిమా చూశారనే విషయాన్ని శివకార్తికేయన్ సోషల్ మీడియాలో వెల్లడించారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా అందరూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. "నా ఆరాధ్య దైవం, నా తలైవర్ సూపర్‌స్టార్ రజనీకాంత్ సార్ నుండి ఇప్పుడే 'మదరాసి'కి ప్రశంసలు అందుకున్నాను. "మై గాడ్, ఎక్సలెంట్. ఏమి పర్ఫార్మెన్స్. ఏమి యాక్షన్. సూపర్ సూపర్ శివ కార్తికేయన్. నాకు సినిమా చాలా బాగా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు" అంటూ ఆయన ట్రేడ్‌మార్క్ నవ్వుతో పాటు నా తలైవర్ నుంచి హృదయపూర్వక శుభాకాంక్షలు వచ్చాయి. లవ్ యు తలైవా" అని శివ కార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.గతంలో పలు సందర్భాల్లో ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. రజినీ సైతం శివ కార్తికేయన్ సినిమాలు చూసినప్పుడు ఇంటికి పిలిచి మరీ అభినందించారు. 'కూలీ' షూటింగ్ జరుగుతున్నప్పుడు శివకార్తికేయన్ సెట్స్ కి వెళ్లి రజనీకాంత్ ను కలిసి కాసేపు మాట్లాడి వచ్చారు. ఇప్పుడు మదరాసి సినిమాకి తాను ఎంతో ఆరాధించే హీరో నుంచి ప్రశంసలు దక్కడంతో శివ ఖుషీ అవుతున్నారు.

# సెట్స్‌లో మా అమ్మను చూసి నాన్న స్టెప్పులు మర్చిపోయారు



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కిష్కింధపురి'. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించిన ఈ హారర్ థ్రిల్లర్ ను షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. శుక్రవారం(సెప్టెంబర్ 12) ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ప్రచారంలో చివరి అంకమైన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించారు. దీనికి దర్శకులు అనిల్ రావిపూడి, బుచ్చిబాబు, చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా తన తండ్రి చిరంజీవికి అమ్మ సురేఖ అంటే కాస్త భయమని సుస్మిత నవ్వుతూ చెప్పింది. దీనికి ఉదాహరణగా ఓ సరదా ఇన్సిడెంట్ ను పంచుకున్నారు. "మన శంకర వరప్రసాద్ గారు' సెట్స్ లో ఇవాళ ఓ చిన్న విషయం జరిగింది. ప్రస్తుతం ఓ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. మా అమ్మ స్పెషల్ గా షూట్ కి వచ్చారు. అప్పటిదాకా నాన్న చాలా బాగా డ్యాన్స్ చేస్తున్నారు. సడన్ గా ఆమె వచ్చి ఎదురుగా కూర్చోవడం వల్ల డ్యాన్స్ కొంచం అటు ఇటు అవ్వడం, స్టెప్పులు మర్చిపోవడం వంటివి జరిగాయి. ఆయనపై అమ్మ ఎఫెక్ట్ పడిందని అనుకుంటున్నాను" అని సరదాగా చెప్పారు. దీంతో ఎంత మెగాస్టార్ అయినా భార్య అంటే భయపడాల్సిందే అంటూ ఫ్యాన్స్ ఫన్నీ కామెంట్స్ చేశారు. (భారీ రేటుకి 'అఖండ 2' ఓటీటీ రైట్స్.. బాలయ్య క్రేజ్ నెక్ట్స్ లెవల్ అంతే..)

తన మోస్ట్ ఫేవరెట్ జానర్ హారర్ థ్రిల్లర్ అని, 'కిష్కింధపురి' తప్పకుండా విజయం సాధించాలని సుస్మిత కోరుకున్నారు. "ట్రైలర్ మైండ్ బ్లోయింగ్ గా, ఫెంటాస్టిక్ గా ఉంది. డైరెక్టర్ కౌశిక్ ఇంటెన్స్ విజువల్స్ చూపించారు. హ్యూమర్ టచ్ ఇస్తూ చాలా ఇంట్రెస్టింగ్ ప్రజెంట్ చేశారు. కిష్కింధపురి అనే టైటిల్ తోనే అందర్నీ ఒక సూపర్ నాచురల్ వరల్డ్ లోకి ఈజీగా తీసుకెళ్ళపోయారు. సాయి శ్రీనివాస్, అనుపమ బెస్ట్ పర్ఫార్మన్స్ ఇచ్చారు. అనుపమ చాలా మందిని భయపెట్టింది. శ్రీనివాస్ సూపర్ నాచురల్ పవర్స్ లేకుండానే భయపెట్టేశాడు. విజువల్స్, మ్యూజిక్ పెంటాస్టిక్ గా ఉన్నాయి. నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షైన్ స్క్రీన్ నుంచి ఏ సినిమా వచ్చినా ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉంటాయి" అని సుస్మిత చెప్పుకొచ్చారు.

# ఆడియన్స్.. పిచ్చోళ్లా మీరు?



మౌళి తనూజ్, శివానీ నాగారం హీరోహీరోయిన్లుగా సాయి మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'లిటిల్ హార్ట్స్'. ఈటీవీ విన్ ప్రొడక్షన్ లో రూపొందిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేశారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రానికి ఆడియన్స్ నుంచి ఊహించని రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా యూత్ కి ఈ సినిమా బాగా కనెక్ట్ అయింది. బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబడుతూ దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం గురువారం థ్యాంక్స్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు పాల్గొన్నారు. హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ.. "లిటిల్ హార్ట్స్ సినిమా కోసం టీమంతా ఎంతో కష్టపడ్డారు. ప్రతి ఒక్కరు 100% ఎఫర్ట్ పెట్టారు. అందరికీ థాంక్యూ థాంక్యూ సో మచ్. ఆడియన్స్.. పిచ్చోలా మీరు?. ఒక మంచి సినిమా వస్తే ఇంతగా సపోర్ట్ చేస్తారా?. మేము అసలు ఎక్స్పెక్ట్ చేయలేదు. మంచి సినిమా చేసామని తెలుసు. ఫస్ట్ వీక్ లో కొంతమంది వస్తారు.. టాక్ స్ప్రెడ్ అయితే ఆ నెక్స్ట్ వీక్ ఆడుతుంది అనుకున్నాం. దానికే మేం ప్రిపేర్ అయ్యాం. జనాల వరకూ తీసుకెళ్లడానికి ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి ప్రమోషన్స్ చేశాం. ఓటీటీలలో సినిమాలు చేసే ప్రేక్షకులను థియేటర్ కి రప్పించడం అంటే కష్టం. అందుకే అసలు వస్తారా లేదా? అని డౌట్ ఉండేది. థియేటర్లకి రప్పించగలమా? అని భయమేసింది. కానీ ప్రీమియర్స్, ఫస్ట్ రోజు ఫుల్స్ పడ్డాయి" అని చెప్పాడు. "ఇండస్ట్రీ నుంచి పెద్ద పెద్ద వాళ్ళు అందరూ కాల్స్ చేస్తున్నారు.. ట్వీట్లు వేస్తున్నారు. బండ్ల గణేష్ అన్న కాల్ చేసి 'అమ్మా.. మౌలీ చితకమింగావ్' అన్నాడు. రవితేజ గారు కాల్ చేశారు. 'నా చిన్నప్పుడు నేను చేసిన సినిమాలాగే ఉంది. చాలా అంటే చాలా బాగా చేసావ్' అని చెప్పారు. నా ఫేవరెట్ హీరో నాని ట్వీట్ వేశారు. ఆయన ట్వీట్ చేస్తే నేను ఎక్కడో గాలిలో ఉన్నాను. ఇంకా దిగలేదు.. నేను ఇంకా గాలిలోనే ఉన్నాను. ఈ వారం అంతా గాలిలోనే ఉంటాను. నేను కిందకి దిగను. ఈ మూమెంట్ ఎంజాయ్ చేస్తున్నాను. 100% ఎంజాయ్ చేస్తున్నాను.. దాన్ని ఎవ్వడూ ఆపలేడు. థాంక్యూ సో మచ్ ఆడియన్స్. నేను ఇలాగే కష్టపడతా మంచి స్క్రిప్ట్స్ తోనే వస్తా.. మంచి మంచి సినిమాలతోనే వస్తా. మీరు నమ్మి థియేటర్ కి రండి. కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తా. మీ రూపాయికి పది రూపాయలు కంటెంట్ తీసుకొస్తా. ప్రొడ్యూసర్లు రూపాయి పెడితే 10 రూపాయలు వచ్చేలాగా పని చేస్తా" అని మౌళి అన్నాడు.

# ఇద్దరు ముద్దుగుమ్మలతో సిద్ధు జొన్నలగడ్డ



సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన దర్శకత్వంలో 'తెలుసు కదా' చిత్రం తెరకెక్కుతోంది. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది. తాజాగా విడుదలైన టీజర్ ఆకట్టుకుంటోంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం కాబోతున్నారు. ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ ఇదివరకే రరిలీజ్ చేసిన 'మల్లికా గంధ' మ్యూజికల్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా టీజర్ యూ విడుదల చేశారు. ఇవాళ సెప్టెంబర్ 11వ తేదీ ఉదయం 11 గంటల 11 నిమిషాలకు 'తెలుసు కదా' టీజర్ ను లాంచ్ చేశారు. "ప్రేమ ఇంత గందరగోళంగా, ఇంత వినోదాత్మకంగా ఎప్పుడూ లేదు" అంటూ చిత్ర బృందం విడుదల చేసిన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. ఇందులో సిద్ధూ హీరోయిన్లని లవ్ చేస్తూ కనిపించారు. టిల్లుగాడి స్టైల్ లో చెప్పిన డైలాగ్స్ అలరిస్తున్నాయి. ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం సమకూర్చారు. అక్టోబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కట్టె కాలే వరకూ చిరంజీవి అభిమానినే..

మెగాస్టార్ చిరంజీవి, నయనతార కలిసి నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కూడా కనిపించనున్నారు. అయితే ఈ సినిమాలో చిరంజీవి గారికి కొరియోగ్రఫీ చేసే అవకాశం పొందిన కొరియోగ్రాఫర్ విజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన కల నెరవేరినందుకు ఆయన ఆనందానికి అవధుల్లేవని ఈ పోస్ట్ చూస్తే అర్థమవుతోంది. చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుందని, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తన చిన్ననాటి కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. "చిన్నప్పటి కల.. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి డ్యాన్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి గాడ్ ఆఫ్ డ్యాన్స్ అయిన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి



గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక బిగ్గెస్ట్ ఇయర్ అనుకుంటున్నా" "ఈరోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మిత గారు, సాహు గారు. మీ సపోర్ట్ కి థ్యాంక్స్. ఇది నాకు ఎప్పటికీ మర్చిపోలేని గిఫ్ట్. మీకెప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను. సమీర్ సర్ సపోర్ట్ కి ధన్యవాదాలు. బాస్‌తో వర్క్ చేయాలనేది ప్రతి ఒక్క డ్యాన్సర్ డ్రీమ్. నాకైతే ఇంకా స్పెషల్. ఎందుకంటే నాకు ఇష్టమైన హీరో.. మా అమ్మానాన్నలకు కూడా ఇష్టమైన హీరో మెగాస్టారా చిరంజీవి. వారిద్దరి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన దాకా చేరుకున్నానని భావిస్తున్నా. థ్యాంక్యూ సో మచ్ చిరంజీవి సార్. ఐ లవ్ యూ ఫరెవర్. ఈ కట్టె కాలే వరకూ మీ ఫ్యాన్‌నే" అని విజయ్ తన పోస్టులో రాసుకొచ్చారు.

# రెండు బిగ్ సర్‌ప్రైజ్‌లు



'మిరాయ్' సినిమాలో తన పాత్ర గురించి తేజ మాట్లాడుతూ.. "ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, తనకి యోధులకి ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఎంత దూరం వెళ్తాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం జర్నీ చేసే క్యారెక్టర్ లో కనిపిస్తా" అని చెప్పాడు. "మన ఇతిహాసాలతో చాలా ఆర్గానిక్ గా బ్లెండ్ అయిన కథ ఇది. బలవంతంగా ఇరికించింది కాదు. శ్రీరాముడికి సంబంధించి చిన్న పోర్షన్ ఉన్నప్పటికీ, అది చాలా స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. అలాగే ఈ సినిమాలో రెండు సర్ ప్రైజ్ లు ఉన్నాయి. అవేంటనేది రేపు ఆడియన్స్ చూడబోతున్నారు" అని అన్నాడు.

"మిరాయ్ క్లీన్ ఫ్యామిలీ ఫిలిం. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు యాక్షన్ అడ్వెంచర్, ఫాంటసీ, ఎమోషన్, డివోషనల్, ఎలివేషన్.. ఇలా అన్నీ ఉంటాయి. ఇది అందరికీ నచ్చే సినిమా. ముఖ్యంగా పిల్లల్ని ఎక్కువగా ఆకట్టుకునే సినిమా అవుతుంది. ఆడిటోరియం ఎక్స్పీరియన్స్ ఉన్న ఫిలిం. థియేటర్స్ లో ఎక్స్ట్రార్డినరీ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ సినిమా ఇవ్వాలని ఉద్దేశంతో వర్క్ చేశాం. దాన్ని ఎచీవ్ చేశామని భావిస్తున్నాం. ప్రేక్షకులందరూ అదే ప్రేమతో మమ్మల్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అని తేజ అన్నాడు. సినిమాలో మొత్తం 9 యాక్షన్ బ్లాక్స్ ఉన్నాయని, ప్రతి యాక్షన్ సీక్వెన్స్ దేనికదే ఛాలెంజింగ్ గా అనిపించిందని పేర్కొన్నాడు. శ్రియ, జగపతిబాబులతో తాను చిన్నప్పుడు కలిసి నటించానని, వారితో మళ్ళీ ఇప్పుడు 'మిరాయ్'లో కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని తేజ సజ్జా అన్నాడు. "జగపతిబాబు, జయరాం లాంటి పెద్ద స్టార్స్ ఈ సినిమా మీద ప్యాషన్ తో చాలా బిజీగా ఉన్నప్పటికీ, మేమంతా కష్టపడుతుంటే వాళ్ళు అంతే కష్టపడ్డారు. మాతో పాటు హిమాలయాలు, నేపాల్, శ్రీలంక వచ్చారు. మైనస్ 80 డిగ్రీస్ వాతావరణంలో కూడా వర్క్ చేశారు. ఈ సినిమా కోసం అంత హార్డ్ వర్క్ చేసినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు" "మంచు మనోజ్ క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్ గా ఉంటుంది. ఒక జీవితాన్ని చూసి వచ్చిన పాత్ర. ఆ పాత్రకి ఒక ఫిలాసఫీ ఉంటుంది. ఒక పెద్ద డేంజర్ క్రియేట్ చేయగల క్యారెక్టర్. హీరో ఎలా ఎదుర్కోగలడు? అనిపించేలా ఉండే క్యారెక్టర్. టీజీ విశ్వప్రసాద్ లాంటి ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్స్ ని చాలా అరుదుగా కలుస్తాం. ఎక్స్ట్రాడినరీ సినిమా చేద్దామని బిగినింగ్ నుంచి ప్రతి అడుగులో సపోర్ట్ చేశారు. చాలా ఫ్రీడం ఇచ్చి సపోర్ట్ చేశారు. ఆయన అంత స్వేచ్ఛ ఇవ్వడం వల్ల మాకు ఇంకా బాధ్యత పెరిగింది. హరి గౌర ఎక్స్ట్రాడినరీ మ్యూజిక్ ఇచ్చాడు" అని తేజ సజ్జా తెలిపాడు.

# ఓటీటీలోకి

తలైవర్ రజనీకాంత్ నటించిన 'కూలీ' చిత్రం నెల రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసింది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో నాగార్జున విలన్ గా నటించిన ఈ చిత్రం.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో నాలుగు భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఆగస్టు 14న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. మిక్స్ టాక్ వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా 'కూలీ' మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ చేయబడింది. ఇప్పటి వరకూ చిన్న మీడియం రేంజ్ సినిమాలు మాత్రమే నెల రోజుల్లో డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ లోకి వస్తున్నారు. రజనీకాంత్ లాంటి స్టార్ హీరో నటించిన సినిమా కూడా నెల రోజుల్లోనే ఓటీటీలోకి రావడం గమనార్హం.



# ఎన్టీఆర్ స్టైల్‌లో కాలర్ ఎగరేసిన బెల్లంకొండ..

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ నటించిన 'కిష్కింధపురి' చిత్రం విడుదలకి సిద్ధంగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్లో సాయి శ్రీనివాస్ సినిమాపై నమ్మకంగా మాట్లాడారు. ఇది ఒక కొత్త తరహా హారర్ థ్రిల్లర్ అని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుందని అన్నారు. సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ భయపడతారని, దర్శకుడు కౌశిక్ గొప్ప స్థాయికి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పక్కన పెట్టి సినిమా చూడమని సాయి శ్రీనివాస్ ప్రేక్షకులను కోరారు. హీరో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. "మేము ఎంతో కష్టపడి 'కిష్కింధపురి' సినిమా చేశాం. చాలా ప్యాషనేట్ గా ఒక కొత్త జానర్ లో మన తెలుగు ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనుకున్నాం. దానికి అనిల్ రావిపూడి, బుచ్చిబాబు, సుస్మిత వచ్చి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. ఒక మంచి పాయింట్ ని కమర్షియల్ సినిమా ద్వారా ఇంపాక్ట్ ఫుల్ గా చెప్తే దాని రీచ్ వేరు. 'పెద్ది' సినిమాలో ఒక షాట్ పెట్టారు. ఆ ఒక్క షాట్ తో నాకు తెలిసి లక్షల టికెట్లు తెగుతాయి. సినిమా చాలా చాలా పెద్ద హిట్ అయి, నిర్మాత సతీష్ కి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని అన్నారు. "కిష్కింధపురి సినిమా సెప్టెంబర్ 12న వస్తుంది. భయ్యా.. భయపడటం కూడా ఒక ఆర్ట్. ఈ సినిమాతో అందర్నీ భయపెడతాం. మంచి విజువల్స్, సౌండ్స్, మంచి కథ చూశామనే సంతృప్తి ప్రేక్షకులకు ఉంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ ఇరగదీసాడు భయ్యా. బద్దలు కొట్టేయబోతున్నారు. ఫస్ట్ నుంచి ఎండ్ ఫ్రేమ్ వరకు రెండు గంటలు హుక్ అయిపోయి చూస్తారు. నేను ఈ మధ్య ఇచ్చిన స్టేట్మెంట్ చాలా వైరల్ అవుతుంది. '10 నిమిషాల తర్వాత మీరు ఫోన్ పట్టుకుంటే నేను ఫిలిం ఇండస్ట్రీ వదిలేస్తాను' అని అన్నాను. బతకాలనుకుంటుంది ఇక్కడే.. కట్టే కాలే వరకు తెలుగు ఫిలిం ఇండస్ట్రీనే నా లైఫ్. నాకు అర్థం కాని లాజిక్ ఏంటంటే అసలు సినిమా థియేటర్ కి ఫోన్ ఎందుకు?. హ్యాపీగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని జేబులో పెట్టుకొని సినిమా చూడండి"



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,